
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం


తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 44, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 16 - మే - 2026 , వెల రూ.5/-




## తైవాన్‌పై అతి చేస్తే యుద్ధమే

● అంతా ఓకె కానీ తైవాన్ విషయంలో కలుగచేసుకున్నా, అతిగా వ్యవహరించినా దుష్పలితాలు తప్పవని ట్రంప్‌ను చైనా అధినేత జి జిన్‌పింగ్ కటువుగా హెచ్చరించారు.



అంతా ఓకె కానీ తైవాన్ విషయంలో కలుగచేసుకున్నా, అతిగా వ్యవహరించినా దుష్పలితాలు తప్పవని ట్రంప్‌ను చైనా అధినేత జి జిన్‌పింగ్ కటువుగా హెచ్చరించారు. మిగతా 2లో

## ఈజిప్టు తీరంలో విషాదం.. కొట్టుకొచ్చిన 12 మంది మృతదేహాలు

● ఈజిప్టు వాయువ్య మధ్యధరా తీరంలో విషాదం వెలుగు చూసింది. సిడి బరానీ నగర సమీపంలోని అబు గలీలా బీచ్‌లో 12 మంది అనుమానిత అక్రమ వలసదారుల మృతదేహాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



కైరో: ఈజిప్టు వాయువ్య మధ్యధరా తీరంలో విషాదం వెలుగు చూసింది. సిడి బరానీ నగర సమీపంలోని అబు గలీలా బీచ్‌లో 12 మంది అనుమానిత అక్రమ వలసదారుల మిగతా 2లో

## యూకే ఆరోగ్య మంత్రి రాజీనామా



● యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌పై మంత్రుల తిరుగుబాటు కొనసాగుతోంది.

● ఆయన్ను గద్దె దించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.

లండన్: యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌పై మంత్రుల తిరుగుబాటు కొనసాగుతోంది. ఆయన్ను గద్దె దించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే పలువురు ఉప మంత్రులు వైదొలిగారు. మిగతా 2లో

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



❄ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.

❄ హన్వాడ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం, నాణ్యత పరీక్షలను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.

❄ రైతులకు సరిపడా వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. హన్వాడ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, మిగతా 2లో

## హైదరాబాద్‌కు పోటీగా

# టైర్-2 నగరాలు

★ గోదాములకు తరలించేందుకు రవాణా, హామాలీ, గోనె సంచులు అందుబాటులో ఉండాలి

★ రోజుకు సగటున 50 వేల మెట్రిక్‌టన్నులు కొనుగోలు చేపట్టాలి

★ రైతు పండించిన ప్రతి గింజను అధికారులు తూకం వేయాలి

★ హైదరాబాద్‌కు దీటుగా రెండోస్థాయి నగరాలను అభివృద్ధి చేయాలని, అందుకు వీలైనన్ని కేంద్ర ప్రభుత్వం నిధులను రాబట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

★ ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టింది.

★ ఈ మూడు నగరాలకు ప్రత్యేకంగా ఔటర్ రింగ్ రోడ్డును కూడా ప్లాన్ చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే.

★ దీంతోపాటు కార్పొరేషన్‌కు సమీపంలోని మున్సిపాలిటీలతో క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.


**రాష్ట్రంలో 15 రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలి**

**వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌లకు 'ఔటర్' హంగులు!**

**రుణాలు తీసుకునే వెసులుబాటు..**

**క్లాస్-1 నగరాల్లో డ్రింక్ టు ట్యాప్..**

హైదరాబాద్‌కు దీటుగా రెండోస్థాయి నగరాలను అభివృద్ధి చేయాలని, అందుకు వీలైనన్ని కేంద్ర ప్రభుత్వం నిధులను రాబట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టింది. ఈ మూడు నగరాలకు ప్రత్యేకంగా ఔటర్ రింగ్ రోడ్డును కూడా ప్లాన్ చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2లో



### కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై

## ప్రజలకు అవగాహన కల్పించాలి



ж కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్‌పర్సన్ డీకే అరుణ అధికారులను ఆదేశించారు.

ж నారాయణపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) మూడో సమావేశం ఎంపీ డీకే అరుణ అధ్యక్షతన నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మిగతా 2లో

## యూఏఈ పర్యటనలో ప్రధాని మోదీ..

# కీలక ఒప్పందాలపై సంతకాలు

**పశ్చిమాసియా సంక్షోభం వేళ యూఏఈలో ప్రధాని మోదీ పర్యటన**

● ఇంధన భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమేద ప్రధాన లక్ష్యం

● ఎల్‌పీజీ, పెట్రోలియం నిల్వలపై కుదిరిన కీలక ఒప్పందాలు

● భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు యూఏఈ అంగీకారం

● గుజరాత్‌లో షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు మరో కీలక ఎంఓయూ



పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఇంధన సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో పర్యటిస్తున్నారు. దేశంలో నాలుగేళ్ల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తరుణంలోనే ఈ పర్యటన జరగడం మిగతా 2లో

### ముస్లిం లీగ్‌కు మద్దతు:

### సెక్యులరిజంపై కేరళం జవీ కీలక వ్యాఖ్యలు



తీవ్రవాద శక్తులకు తావు లేదు..కేరళం కాబోయే ముఖ్యమంత్రి వీడీ సతీశన్ తన మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్)కు మద్దతుగా గళమెత్తారు.

కేరళం కాబోయే ముఖ్యమంత్రి వీడీ సతీశన్ తన మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్)కు మద్దతుగా గళమెత్తారు. బీజేపీ చేస్తున్న విద్వేషపూరిత ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు.కేరళంలో లౌకిక విలువల విషయంలో మిగతా 2లో

## దేశంలో 8.2 కోట్ల ఓట్లు జోడిస్తే..

# 5.90 లక్షల ఓట్లు తొలగించారు.

**అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్**

● కేంద్ర ప్రభుత్వం మరో భారం మోపింది

● కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు

● అందుకే వాళ్లకు వణుకుపుడుతుందన్నారు.



కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకుపుడుతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మిగతా 2లో

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు, కానీ!: కవిత ఆసక్తికర వ్యాఖ్య



ж కేసీఆర్ సీఎం అయ్యాక ప్రజలకు దూరమయ్యారన్న కవిత

ж పరిపాలన కాలంలో కేసీఆర్ యంత్రంలా పని చేశారని వ్యాఖ్య

ж అందుకే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదన్న కవిత

ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని, అందులో ఎవరికీ అనుమానాలు లేవని మిగతా 2లో

## ప్రజలకు ప్రపంచస్థాయి వైద్యం అందించాలనే

# లక్ష్యంతో టిమ్స్ ఏర్పాటు చేశాం

**కసీఆర్ ఉంటే రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది: 'టిమ్స్' ప్రారంభంపై కేటీఆర్ ఫైర్**

**పేద ప్రజల ఆరోగ్యం కోసమే టిమ్స్ ఆసుపత్రులు: కేటీఆర్**

**ప్రజా వైద్యంలో విప్లవాత్మక మార్పులు..**

➤ హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను చేరువ చేయాలనే సంకల్పంతోనే కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్‌కు అంకురార్పణ చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

➤ సనత్‌నగర్ 'టిమ్స్' నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన,ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రత్యేకతలు, గత ప్రభుత్వ కృషిని వివరించారు.

➤ గతంలో కేవలం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులపైనే భారం ఉండేదని, కానీ నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో టిమ్స్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.

➤ హైదరాబాద్‌లో AIIMS స్థాయి వైద్యం అందించాలనేది కేసీఆర్ విజన్ అని ఆయన స్పష్టం చేశారు.

➤ మొత్తం 22 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో 'టిమ్స్' నిర్మాణం జరిగిందని, దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దినట్లుగా వెల్లడించారు.

➤ 300 ఐసీయూ బెడ్లతో సహా వేలాది మందికి చికిత్స అందించే సదుపాయం ఉందని అన్నారు.



కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్‌కు అంకురార్పణ చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సనత్‌నగర్ 'టిమ్స్' నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రత్యేకతలు, గత ప్రభుత్వ కృషిని వివరించారు. ఈ సందర్భగా హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను చేరువ చేయాలనే సంకల్పంతోనే ఆయన మాట్లాడుతూ.. గతంలో కేవలం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులపైనే మిగతా 2లో

## మోడీ సూచనలు దేశ ఆర్థిక భద్రతకు సంబంధించినవి



❖ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వాలే కాకుండా, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

❖ దేశభక్తి అంటే కేవలం ప్రాణత్యాగం కాదని, జీవించి దేశానికి సేవ చేయడం కూడా గొప్ప దేశభక్తి అని పేర్కొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మిగతా 2లో

## ఎల్ నినో నీడలో మనిషి-మంజుల పత్తిపాటి

అడవుల గుండెలో గొడ్డలి గాయంతో
స్వచ్ఛమైన చల్లని గాలి ఆవిరి
అయిపోయింది..!
కాలుష్యపు పొగలు ఎగసి
పక్షుల పాటల మాధుర్యం
మాయమైపోయింది..!
పచ్చదనం పెరిగితే చల్లని రేపు వస్తుంది
అని
గ్రహించలేకపోతున్నాం..!
పచ్చని పంట పొలాలను వెంచర్లు
చేస్తూ...
నేలతల్లి శరీరానికి తూట్లు పొడుస్తున్నాం
అని గ్రహించలేకపోతున్నాం..!
ఎల్ నినో ప్రకృతి శ్వాసలో పుట్టిన
అలజడే
కాని .. మన పాపాల వేడితో అది
ప్రళయగర్జనయి
మన మీదకు వస్తుంది..!
ఒక వైపు ఎండల తుపాను నేలని
కాలుస్తుంటే...
మరో వైపు వరదల రాక్షసి ఊర్లను
ముంచేస్తుంది
ఇది ప్రకృతి కోపం కాదు మనం చేసిన
పాపం
ప్రళయగర్జనయి మన మీదకు వస్తుంది..!
కాబట్టి ఇప్పటికైనా మేలుకో మనిషీ...
ఒక మొక్క నాటు...
భూమి నవ్వేలా ప్రేమతో మొక్కను
కాపాడి...
భావితరాల భవిష్యత్తును నిలబెట్టు..!

రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.



## రైతులకు ప్రాధాన్యతనిస్తూ అన్నదాతకు అండగా కేంద్రంలి

**రైతు పక్షపాతి ప్రధాని మోదీ: ఖరీఫ్ మద్దతు ధరల పెంపుపై బీజేపీ హర్షం**

**సిరికొండ మండలంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**




నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి :సిరికొండ, మే 15:దేశ రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 ఖరీఫ్ సీజన్‌కు గాను వరి సహా 14 రకాల పంటల కనీస మద్దతు ధరలను (మీస్రా) పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మే 13న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ఆమోదం లభించింది.కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వరి మద్దతు ధరను క్వింటాల్‌కు 72 మేర పెంచారు. దీనితో:సాధారణ వరి మద్దతు ధర 2,369 నుండి 2,441 కి పెరిగింది.గ్రేడ్ వరి: మద్దతు ధర 2,389 నుండి 2,461 కి పెరిగింది. ఘనంగా పాలాభిషేకం రైతులకు మేలు చేకూర్చేలా మద్దతు ధరలు పెంచినందుకు కృతజ్ఞతగా, సిరికొండ మండలంలోని తుంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ "రైతుల సంక్షేమమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అన్నదాతకు పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలువుతున్నాయి."అన్నారు ఈ కార్యక్రమంలో తూంపల్లి గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్, వార్డు సభ్యులు భూస రాజు, బీజేపీ నాయకులు గంగామురళి రాజేశ్వర్, ప్రశాంత్, బాల్ రాజ్, లింగ రెడ్డి, నవీన్ మరియు పార్టీ కార్యకర్తలు, స్థానిక రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీమియర్ లేగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ప్రోత్సాహకం




(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిది ) :సిరికొండలో నిర్వహిస్తున్న సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను పురస్కరించుకొని, మన ప్రాంత యువత ఉత్సాహాన్ని గౌరవిస్తూ దేగం సాగర్ పెట్రోల్ పంప్) గారు తన వంతు బాధ్యతగా ?5,000 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ లీగ్ కేవలం ఒక ఆట మాత్రమే కాకుండా, యువత అంతా ఒకచోట చేరి తమ ప్రతిభను చాటుకోవడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. గతంలో దర్పల్లి టోర్నమెంట్‌లో సిరికొండ యువత సాధించిన విజయం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఈ లీగ్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రమశిక్షణతో ఆడి, ఈ పోటీని గ్రాండ్‌గా సక్సెస్ చేయాలని కోరుకుంటూ, సహాయం అందించిన సాగర్ గారికి ధన్యవాదాలు తెలియజేసారూ


## రాగి అంబలి పంపిణీ చేసిన హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా

**-మానవసేవయే మాధవసేవ! రాగి అంబలితో ఆరోగ్యం సుభిక్షం**




నేటిశుభోదయ: తలకొండపల్లి తెలంగాణ రాష్ట్రంలోని వేసవికాలంలో ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ నాయకులు, యువకులు,వారి వారి ప్రాంతాలలో మజ్జిగ,మంచినీటి సదుపాయాన్ని, రాగి అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల యొక్క దాహార్తిని తీర్చే విధంగా సేవా కార్యక్రమాలను చేయాలని, తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఫర్ కౌన్సిల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా తెలిపారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అయిల్ శ్రీశైలం గౌడ్,సాయి కుమార్ గౌడ్,తిరుపతి,నరసింహ,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రిన్సిపాల్ పై బదిలీ వేటు..!!



హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 15 (నేటి శుభోదయ):మడికొండలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ డి. ఉమామహేశ్వరిపై ఎట్టకేలకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థినులను మానసికక్షోభకు గురిచేయడం, శారీరక దాడులకు పాల్పడడం వంటి ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను మహబూబాబాద్‌కు బదిలీ చేస్తూ గురుకుల సొసైటీ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.?గతంలో నాలుగు నెలల క్రితం కేవలం ఆలస్యంగా వచ్చారన్న కారణంతో 11 మంది విద్యార్థినులను ఆమె దారుణంగా కొట్టడంతో, బాధితులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. విద్యార్థినుల భవిష్యత్తును, మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు చేపట్టిన విచారణలో ప్రిన్సిపాల్ తీరు తప్పుగా ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆమెను తక్షణమే బదిలీ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

## గడ్కోల్‌లో దశాబ్దాల డ్రైనేజీ సమస్యకు మోక్షం

**సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభం: గ్రామస్థుల హర్షం**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతి నిధి ):సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలోని మైసమ్మ గల్లీ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య పరిష్కార దిశగా అడుగులు పడ్డాయి. ఎన్నో ఏళ్లుగా మురుగునీరు సరిగ్గా పోక, స్థానికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు శ్రీకారం చుట్టింది.గ్రామ సర్పంచ్ లతా శంకర్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డిల ప్రత్యేక చొరవతో శుక్రవారం జేసీబీ సహాయంతో డ్రైనేజీ పనులను అధికారికంగా ప్రారంభించారు. మైసమ్మ గల్లీలో మురుగునీరు సాఫీగా వెళ్లేలా ప్రణాళికాబద్ధంగా కాల్వల తవ్వకం పనులను చేపట్టారు.తీరిన ఏళ్ల నాటి కష్టం..తమ గల్లీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలోనే కాకుండా, సాధారణ రోజుల్లో కూడా మురుగునీరు రోడ్లపైకి చేరి తీవ్ర దుర్వాసన వచ్చేదని, దోమల వ్యాప్తితో రోగాల బారిన పడేవాళ్లమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రస్తుత సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించడంపై మైసమ్మ గల్లీ ప్రజలతో పాటు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీల హక్కుల కోసం బోనకల్‌లో గళమెత్తిన కార్మికులు

**కూలీల పొట్టకొట్టే బిల్లులు రద్దు చేయాలి -- పని దినాలు, వేతనాలు పెంచాలి"**

**కేంద్ర ప్రభుత్వంపై పొన్నం వెంకటేశ్వరరావు తీవ్ర విమర్శలు**




రాథోడ్, బోనకల్, మే 15:జాతీయ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వి.బి.జి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, కార్మికులకు సంవత్సరానికి 200 పని దినాలు కల్పించడంతో పాటు రోజువారీ వేతనాలను పెంచాలని కోరారు.అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర వేతన చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే భారీ ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.నిరసన అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరీ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, గద్దె రామారావు, మారుతి కృష్ణయ్య, గద్దె స్వాతి, రైతు సంఘం నాయకులు బిల్లా విశ్వనాథం, గడ్డికొప్పుల పుల్లయ్య, వ్యవసాయ కార్మికులు గుద్దేట గోపి, తిరుపతమ్మ, గంగుల నాగేశ్వరరావు, గద్దె పద్మ, గద్దె ఎలమంద, మోదుగు వెంకటేశ్వర్లు, నారపోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రసూతి ఆస్పత్రికి దాతల చేయూత..!

హనుమకొండ జిల్లా ప్రతినిధి ;నేటి శుభోదయ (మే 15): "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న"అన్నట్లుగా హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి గురువారం "బన్ను ఆరోగ్య సేవ సొసైటీ "ఆధ్వర్యంలో రూ..38 లక్షల విలువైన వైద్య పరికరాలు, సామాగ్రిని అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బన్ను ఆరోగ్య సేవా సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య హనుమకొండ ప్రసూతి పర్యవేక్షకురాలు డాక్టర్ విజయలక్ష్మి ఆర్ఎంపి డాక్టర్ మంజుల బన్ను ఆరోగ్య సేవ సొసైటీ అధ్యక్షుడు వీరమల్లు రంజిత్ రెడ్డి డైరెక్టర్ కిరణ్ కుమారి మేనేజర్ నీతా తదితరులు పాల్గొన్నారు. సామాజిక సేవల ద్వారా బన్ను ఆరోగ్య సేవా సొసైటీ ఇంత పెద్ద మొత్తంలో ..38 లక్షలు దాతృతంగా ప్రజల ఆరోగ్యం కోసం ముందుకు రావడం పట్ల పలువురు ప్రశంసిస్తున్నారు.


## సొసైటీలలో నామినేటెడ్ విధానం సరికాదు

**- రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి**

**ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండళ్లను నియమించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం వల్ల కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే పదవులు దక్కే పరిస్థితి ఏర్పడు తోందన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధ చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 243 ఆర్టికల్ ప్రకారం సహకార సంఘాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని నిబంధన ఉందని గుర్తు చేశారు.ప్రొఫెసర్ వైద్యనాథన్ కమిషన్ నివేదిక ప్రకారం సహకార సంఘాలను స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రజాస్వామ్య సంస్థలుగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు లేకుండా నామినేటెడ్ విధానం అమలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.చట్ట వ్యతిరేక, ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీటీ కార్యాలయ అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్లపల్లి శంకరయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు వెన్నం భాస్కర్, రైతు సంఘం మండల కార్యదర్శి ఏలూరి భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల నాయకులు మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, గోకినేపల్లి రామ్మూర్తి,



గణపరపు నాగయ్య , గంధం రవి, గణపరపు చినవీరన్న, పగిళ్ల వీరభద్రం, గూడ బాబు రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, బూరా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల పిల్లలు చదివే స్కూళ్లలో ఫీజులు ఇంకెంత ఉంటాయో ఊహించగలరా

హైదరాబాద్, అమరావతి, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇండియాలో ఈ స్కూల్స్ ఫీజులు చూస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిందే. హైయెస్ట్ ఎక్కడంటే ఇప్పటి పరిస్థితుల్లో మధ్యతరగతి కుటుంబాలకు పిల్లలను సాధారణ ప్రైవేట్ స్కూల్లో చేర్పించడం కూడా సులభం కాదు. ఫీజులు లక్షల స్థాయికి చేరుకున్నాయి. మరి కోటీశ్వరులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల పిల్లలు చదివే స్కూళ్లలో ఫీజులు ఇంకెంత ఉంటాయో ఊహించగలరా ఏడాదికి ఒక పెద్ద ఉద్యోగి సగటు జీతం అంత ఫీజు ఇక్కడ ఉంటుంది. దేశంలోనే అత్యంత ఖరీదైన పాఠశాలలు ఏవి? అక్కడ ఫీజులు ఎంత ఉంటాయో తెలిస్తే మీరు నిజంగానే షాక్ అవుతారు. మరి ఆ వివరాలు చూద్దాం, లక్షల్లో ఫీజులు, చూపరులను ఆశ్చర్యపరిచే సౌకర్యాలు.మన దేశంలో కొన్ని స్కూళ్లలో వార్షిక ఫీజులు రూ. 10 లక్షల నుంచి ప్రారంభమై రూ. 22 లక్షల వరకూ వెళ్తున్నాయి. ముంబైలోని అంబాని ఇంటర్నేషనల్ స్కూల్ లో చదవాలంటే సంవత్సరానికి దాదాపు రూ. 12 లక్షల నుంచి మొదలై, రూ. 15 లక్షలకు మించి కూడా ఫీజులు వసూలవు తున్నాయి.ఇక అలాగే డెహ్రాడూన్‌లోని ప్రసిద్ధ 'డూన్ స్కూల్' లో కూడా దాదాపు రూ. 15 లక్షల వరకు ఉంటుంది. ఒక సామాన్యుడి జీవితకాల పొదుపు ఇక్కడ కేవలం ఒక ఏడాది ఫీజుతో సమానం అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.అత్యంత ఖరీదైన పాఠశాలలు ఇవే మరి.

## మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పరీక్ష ఫలితాల విడుదల హర్షనీయం




ఖమ్మం, నేటి శుభోదయ ::: 2023 వ సంవత్సరంలో నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్ష పూర్తయిన రెండు సంవత్సరాల తర్వాత అనేక అవరోధాలను కోర్టు తీర్పు పూర్తయిన అనంతరం ఎంపిహెచ్ఏ (ఎఫ్ ) యొక్క ఫలితాలు విడుదల చేసినందుకుగాను నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్, సెక్రెటరీ ఎన్ సందీప్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు .అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ రెగ్యులర్ ఉద్యోగం లేక, చాలీచాలని వేతనాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ప్రభుత్వ నిర్ణయం హర్షించదగినని పేర్కొన్నారు. మెరిట్ జాబితాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క సర్వీస్ వెయిటేజ్ మార్క్స్ కొంతమందికి యాడ్ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారికి న్యాయం చేకూరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, వీలైనంత త్వరగా నియామక ప్రక్రియను పూర్తి చేసి నియామకాలు చేపట్టాలని,ఇంకా వివిధ కేడర్లలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్, ట్రెజరర్ శివ, సభ్యులు దేవయ్య, హరీష్, విజయ్, విజయ కుమారి, కృష్ణవేణి, సునీత రాజ్యలక్ష్మి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పతాక ఎగరేసిన విద్యార్థులు

**వంద శాతం ఫలితాలతో మరోసారి విద్యాసంస్థకు కీర్తి.....**

**17 మంది పూర్తి మార్కులు......విద్యార్థుల విజయాలతో గర్విస్తున్న విద్యాసంస్థ**







నేరెడ్ మెట్ , మే 15: ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్ కె పురం మరోసారి విద్యా ప్రతిభకు చిరునామాగా నిలిచింది. కేంద్ర మాధ్యమిక విద్యా మండలి నిర్వహించిన ఇంటర్మీడియట్ సమాన తరగతి పరీక్షల్లో ఈ విద్యాసంస్థ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చి శాతం వంద ఫలితాలను నమోదు చేశారు. కేవలం ఉత్తీర్ణతతోనే కాకుండా 17 మంది విద్యార్థులు పూర్తి మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది.పాఠశాల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి మరోసారి ఫలితాల్లో ప్రతిఫలించాయి. పరీక్షల్లో యశ్వి గ్రేవాల్ 97.6 శాతం మార్కులతో అగ్రస్థానంలో నిలిచి విద్యాసంస్థకు గర్వకారణమయ్యారు. ఆర్. విశాలి 96 శాతం మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, ఆదిత్య త్రిపాఠి 94.8 శాతం, గ్లోరియా ఫెర్నాండెజ్ 94.4 శాతం, సుమీత్ కుమార్ 94.2 శాతం మార్కులు సాధించి ప్రతిభ చాటారు.విభాగాల వారీగా కూడా విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. సైన్స్ విభాగంలో యశ్వి గ్రేవాల్ అగ్రస్థానంలో నిలవగా, మానవీయ శాస్త్ర విభాగంలో రీనా ముఖర్జీ 93.8 శాతం మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. వాణిజ్య విభాగంలో ఎం. అక్షయ పూజా 90.6 శాతం మార్కులతో ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా విద్యాసంస్థ చైర్మన్ బ్రీగ్ శైలంద్ర సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, కఠోర శ్రమ, లక్ష్యసాధనతో ఈ ఘనత సాధించారని అభినందించారు. విద్యార్థుల విజయాలు విద్యాసంస్థ ప్రతిష్ఠను మరింత పెంచాయని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయురాలు అర్చన రాయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజయంలో ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల ప్రధాన పాత్ర పోషించాయని తెలిపారు. ఫలితాలు చూసి విద్యాసంస్థ గర్వంగా ఉందని, భవిష్యత్తులోనూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయోత్సాహంతో విద్యాసంస్థ ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆశీర్వదించారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సత్కరించిన పాలెపు వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వివిధ ముఖ్యమంత్రుల వద్ద మంత్రి గా 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, 44 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ దంపతులు మంత్రి తుమ్మల ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఈ తెలంగాణ రాష్టానికి మరోసారి మంత్రి గా, అవకాశం వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి తుమ్మల పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, డివిజన్ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో గృహిణి అదృశ్యం

**నేరేడ్మెట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు**



నేరేడ్ మెట్ మే 15:ప్రభాత వార్త.:కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ గృహిణి ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయిన ఘటన నేరేడ్మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కురింగం కాలనీకి చెందిన అంబాల రోజా (29) ప్రస్తుతం భర్త మణికంఠతో కలిసి పీబీ కాలనీ, ఓల్డ్ సఫిల్‌గూడలో నివాసం ఉంటోంది.ఈ నెల 14వ తేదీ ఉదయం కుటుంబ విషయమై భార్యాభర్తల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. అనంతరం మనస్తాపానికి గురైన రోజా ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, పరిచయస్తుల వద్ద గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఆమె సెల్‌ఫోన్‌కు సంప్రదించగా స్విచ్‌ఆఫ్‌లో ఉన్నట్లు తెలిసింది.భర్త అంబాల మణికంఠ ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ లో మహిళ అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గృహిణి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ పోలీస్ అధికారి రాజు పిల్లి అరుదైన ఘనత

**– ప్రతిష్టాత్మక "ప్రోకామ్ స్లామ్" ను నాలుగోసారి పూర్తి చేసిన ఖమ్మం వీరుడు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన ప్రముఖ లాంగ్ డిస్టెన్స్ రన్నర్ రాజు పిల్లి మరో అరుదైన ఘనతను సాధించారు. భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్నింగ్ అచీవ్‌మెంట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన "ప్రోకామ్ స్లామ్"ను ఆయన విజయవంతంగా నాలుగోసారి పూర్తి చేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ గోల్డ్ లేబుల్ గుర్తింపు పొందిన నాలుగు ప్రధాన జాతీయ స్థాయి రన్నింగ్ ఈవెంట్లను ఒకే సైకిల్‌లో పూర్తి చేయడం ద్వారా ఈ ఘనతను సాధించారు. ఇప్పటివరకు మొత్తం 4 ప్రోకామ్ స్లామ్ మెడల్స్ మరియు 16 ప్రధాన ఈవెంట్ మెడల్స్ సాధించి దేశంలో ముందువరసలో నిలిచారు.దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రతిష్టాత్మక పరుగు పందెల్లో పాల్గొంటూ, తెలంగాణ పోలీస్ జెండాను గర్వంగా ఎగరేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ఉంటే ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత లక్ష్యాలను కూడా విజయవంతంగా సాధించవచ్చని ఆయన నిరూపించారు. రాజు పిల్లి పూర్తి చేసిన ప్రధాన పరుగు పందాలు. వేదాంత ఢిల్లీ హాఫ్ మారథాన్ -- 21.097 కి.మీ, టాటా స్టీల్ వరల్డ్ 25 కే కలకత్తా -- 25 కి.మీ, టాటా ముంబై మారథాన్-- 42.195 కి.మీ, టీసీఎస్ వరల్డ్ 10 కే బెంగుళూరు-- 10 కి.మీ.ఈ సందర్భంగా రాజు పిల్లి మాట్లాడుతూ "ఈ ప్రోకామ్ స్లామ్ పూర్తి చేయడం నా చిరకాల కల. ఈ ప్రయాణం కేవలం శారీరక సామర్థ్యానికి మాత్రమే కాదు, మానసిక ధైర్యానికి, అంకిత భావానికి కూడా ఒక పరీక్ష. ప్రతి రేస్ నాకు కొత్త అనుభవాన్ని ఇచ్చింది. ఈ విజయం ముగింపు కాదు, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను చేరుకోవడానికి ఇది ఒక ఆరంభం మాత్రమే. క్రమశిక్షణతో కూడిన ఫిట్‌నెస్ ద్వారా ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని నా లక్ష్యం," అని తెలిపారు.ఈ విజయపథంలో తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు, తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులకు, ఖమ్మం సీపీ సునీల్ దత్, అదనపు డీసీపీ కుమారస్వామి ఆర్, కామరాజు, శ్రీశైలం ఆర్ ఐ లకు, అలాగే ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న హైదరాబాద్ రన్నింగ్ కమ్యూనిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు రన్నింగ్ ప్రపంచాన్ని పరిచయం చేసిన తిరుపతి రెడ్డికి, తెలంగాణ రన్నర్స్ గ్రూప్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు."ప్యాషన్ కోసం పరిగెత్తు, ఒక లక్ష్యం కోసం పరిగెత్తు, ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా పరిగెత్తు "అనే నినాదంతో జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్న పిల్లి రాజును స్ఫూర్తిగా తీసుకొని రన్నర్స్ ముందుకు రావాలని తెలంగాణ రన్నర్స్ గ్రూప్ సభ్యులు కోరుకుంటున్నారు.



## మైనర్‌పై అఘాయిత్య ఆరోపణలు

**భగీరథ్‌ను అరెస్టు చేయాలి.**

**కేంద్ర సహాయ మంత్రిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్**

**ట్యాంక్‌బండ్ వద్ద నిరసనలో మాజీ కార్పొరేటర్ మేకల సునీత**



నేరెడ్ మెట్ , మే 15, నేటి శుభోదయ : మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని గౌతమ్‌నగర్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నిందితుడిపై పోక్సో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, అధికార హోదాలు నిందితులను రక్షించడానికి కాదని వ్యాఖ్యానించారు.మే 8న బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే భగీరథ్‌ను అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణలో మహిళలు, బాలికల భద్రతపై ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొని సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



## తరుగు పేరుతో రైతుల ను నిలువు దోపిడీ చేయకండి


**– తరుగు పేరుతో కోత పెట్టిన సొమ్మును వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి**

**జూలూరుపాడు సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఎస్ కే సాబీర్ పాషా**



జూలూరుపాడు, నేటి శుభోదయ ::: ధాన్యం క్వింటాకు ఐదు కిలోల తరుగు తీయడం రైతులను నిలువు దోపిడీ చేయడమేనని, దీనిని వెంటనే నిలిపివేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్ లో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం వలమల్ల సామేలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సాబీర్ పాషా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తే, తరుగు పేరుతో అడ్డగోలుగా కోత విధిస్తూ అన్నదాతలను మోసం చేయడం అన్యాయ మన్నారు. ఇప్పటివరకు కోత పెట్టిన ధాన్యం విలువను లెక్కకట్టి ఆ సొమ్మును తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. తరుగు పేరుతో రైతులకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా టార్పాలిన్లు, గిడ్డంగి సౌకర్యం, తాగునీరు, ఎండ తగలకుండా నీడ వంటి కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పెట్రోల్ డీజిల్ ధరల పెంపు సామాన్య ప్రజల నడ్డి విరిచే ప్రయత్నం కొనసాగిందని దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ దేశాన్ని దోచు కుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు , సహాయ కార్యదర్శి ఎస్ కే నాగుల్ మీరా , నాయకులు ఎల్లంకి మధు, యాస రోశయ్య, తూము కోటయ్య, పోనేకంటి వెంకటేశ్వర్లు, కంచర్ల రాఘవేంద్రరావు, సిరిపురపు వెంకటేశ్వర్లు, కొండ వీరయ్య, చిమట ముత్తయ్య , పాలెపు ప్రభాకర్ , ఊడల సుధా, బరగడ రమేష్, పత్తిపాటి మహేష్, ఉదారి నాగయ్య , చల్లగొండ్ల సతీష్, చీమకుర్తి సంతోష్, యరాదశి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి



: మారిశెట్టి నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి మండల భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ ) ఆధ్వర్యంలో కొదాడ – ఖమ్మం రోడ్ లో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నేలకొండపల్లి మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో పేద ప్రజలపై ఎటువంటి భారం మోపమని హామీ ఇచ్చి ఆ హామిని విస్మరించి మాట తప్పడం సరి కాదన్నారు. ప్రజలను అన్ని రకాలుగా నమ్మించి ఓట్లు దండుకొని ఇప్పుడు 15 రోజుల గడవక ముందే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచి సామాన్య ప్రజలకు, వాణిజ్య వ్యాపార సంస్థలను కోలుకోలేని విధంగా ధరలను పెంచిందని అన్నారు. అనంతరం కర్నాటి క్రిష్ణయ్య భవన్ నుండి ఆటోకి తాడు కట్టి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు లాగుతూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కాశబోయిన అయోధ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సిపిఐ నాయకులు యస్ కే సలాం, మూడు శ్రీనివాసరావు, కొండ్రుగట్టు నాగరాజు, చెన్నబోయిన వెంకన్న, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు మద్దతు ధరల ప్రకటన కంటితుడుపు చర్యే

**– స్వామినాథన్ సిపాసులను అమలు చేయాలి**


**– సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు,నామమాత్రపు కంటి తుడుపు చర్యేనని సిపిఎం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. దీనివలన రైతులకు జరిగే ప్రయోజనం శూన్యం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి రైతాంగం పట్ల కనీసం సానుభూతి లేదని మరోసారి రుజువయిందని అన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు నమోదు చేస్తానని, పదేపదే చెప్పి, రైతులను నమ్మించి మోడీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయిన, హామీని నిలబెట్టు కోలేదని, ఇంతకంటే నమ్మకద్రోహం మరొకటి లేదన్నారు.రైతుల పెట్టుబడి గత ఏడాది కంటే వేలల్లో పెరిగితే,10 రూపాయలు, 75 రూపాయలు మొక్కజొన్న,వరికి పెంచటం అంటే రైతులను హేలన చేయటం అవమానించటమే అన్నారు.ఎంగిలి మెతుకులు విదిలిచినట్లుగా, పెంచిన ధరలను డాక్టర్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేసినట్టుగా చెప్పుకోవటం అంటే,రైతాంగాన్ని మోసం చేయటమే అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలుయిస్తూ, రైతులను నిర్లక్ష్యం చేసే బిజెపికి రైతులు రానున్న రోజుల్లో గుణపాఠం చెబుతా రన్నారు. డాక్టర్ స్వామినాథన్ సిఫారసులు అమలు జరిగేవరకు రైతుల పక్షాన మేము పోరాడుతూనే ఉంటామన్నారు.

## సహకార సంఘం ఎన్నికలు ప్రభుత్వం తక్షణమే నిర్వహించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**



జూలూరుపాడు, నేటి శుభోదయ ::: సహకార సంఘాలకు తక్షణం ఎన్నికలు నిర్వహించి పాలకమండలని ఏర్పాటు చేసి సహకార సంఘాలను బలోపేతం చేయాలని కోరుతూ శుక్రవారం జూలూరుపాడు తాహసిల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా కాలాన్ని గడిపేస్తూ సహకార సంఘాలను నామినేట్ ద్వారా పాలక మండలి ఏర్పాటు చేయాలని ఆలోచన విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భాగస్వామ్యంతో రైతుల షేర్ క్యాపిటల్ తో నడుస్తున్న సహకార సంఘాలలో రాజకీయ జోక్యం చేసుకొని రాజకీయ నిరుద్యోగులకు సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లుగా నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టాలని చూడటం సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోళ్లు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడు లేకపోయారని వారు ఆరోపించారు. రైతుల ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ పాలకలు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రెండు లక్షల పైనున్న పంట రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రుణాలను మాఫీ చేయటంతో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా రబీ పంటకు పూర్తిస్థాయిలో ఇవ్వాలని వారు కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ద్వారా వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసినందుకు ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, యలంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, పొన్నగంటి వెంకటేశ్వర్లు, చిమట ముత్తయ్య, ముత్తిలింగం ఊడల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## రానున్న ఎన్నికల్లో ఖమ్మం ఉమ్మడి జిల్లా బిఆర్ ఎస్ దే:

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**– 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం : వద్దిరాజు రవిచంద్ర**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని,అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతకావడం లేదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయట్లేదన్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిపోవడంతో, సంక్షేమ ఫలాలు అందక పోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. రైతుభరోసా అందక, రుణమాఫీ కాక, ధాన్యం కొనుగోళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా విద్యార్థులు,యువత,మహిళలు,కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనను గుర్తు చేసుకుంటూ చేసిన తప్పుకు బాధ పడుతున్నారని వివరించారు.అసెంబ్లీ ఎన్నికలు 2028లో లేదా 2029లో, ఎప్పుడొచ్చినా కూడా గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రుల దిమ్మెతిరిగేలా 10 సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. ఇందుకుగాను మనమందరం కూడా మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఇప్పుడు అంతటా కూడా డిజిటల్ యుగం నడుస్తున్నదని,ఆ బాటలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా మొదలు పెట్టాలని నిర్ణయించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పార్టీ అధినేత నిర్ణయాన్ని,ఆదేశాన్ని స్వాగతిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేస్తూ బీఆర్ఎస్ ను మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి గా నియమితులైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిని ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు లింగాల కమల్ రాజ్, కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ, పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం,బచ్చు విజయ్ కుమార్, బెల్లం వేణు,మంజుల, కృష్ణ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రోహిణి ని తలపిస్తున్న ఖమ్మం ప్రభుత్వ దవాఖాన

**– ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి**

**– లో వోల్టేజ్ సమస్యతో పనిచేయని ఏసీలు, వైద్య పరికరాలుం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లోపల విద్యుత్ సరఫరా లోపం కారణంగా రోహిణి కార్తె లో ఉండే వేడిమి తలపిస్తోంది అని రోగులు, వారి బంధువులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాకు సరిపడా ట్రాన్స్‌ఫార్మర్లు లేక, లో వోల్టేజ్ సమస్యలతో ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, బాలింతల విభాగంలో పని చేయని ఏసీలతో రోగులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. 240 రావాల్సిన వోల్టేజ్ కేవలం 180 నుండి 200 మాత్రమే రావడంతో పరికరాలు తరచుగా కాలిపోతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చెప్పడం కొసమెరుపు. ఏసీలు లేక ఆపరేషన్ థియేటర్, ఐసీయూల నుండి దుర్వాసన వస్తుందని సిబ్బంది ఫిర్యాదులు చేస్తున్నారంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలి మరి. పలు విభాగాల్లో అత్యవసర పరికరాలు కూడా పని చేయకపోవడంతో సరైన చికిత్స అందించ లేకపోతున్నామని వైద్యుల అసంతృప్తిని మనం కళ్ళారా చూస్తూనే ఉన్నాము. ఎండాకాలంలో ఏసీలు పనిచేయక రోగులు, వైద్యులు ఇబ్బంది పడుతున్నారని సరిపడా ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చి, నాణ్యమైన విద్యుత్ అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కోరుతున్నారు.

## చెక్పోస్టుల వద్ద సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

**: ఎస్పీ రోహిత్ రాజు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,( నేటి శుభోదయ ),జూలూరుపాడులో రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్పోస్టును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పండుగ సమయంలో పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఇతర ప్రాంతాల సరిహద్దుల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పోలీసు సిబ్బంది చెక్పోస్ట్ తనిఖీల్లో పాల్గొన్నారు.



## పోక్సో నిందితుడు బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**– బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఓ డబ్ల్యూ, పివైఎల్ , పిడిఎస్ యు, ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సరిత క్లినిక్ సెంటర్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై కేసు నమోదై వారం రోజులు నడుస్తున్నా ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే ఫోక్సో నిందితుడైన బండి భగీరథ్ ను అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పిఓడబ్ల్యూ, పివైఎల్, పిడిఎస్ యు , ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను సరిత క్లినిక్ సెంటర్లో దహనం చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ మైనర్ బాలికను ప్రలోభ పెట్టి అఘాయిత్యానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ని ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఇదే నేరానికి సామాన్యులు వడిగడితే ఆఘ మేఘాల మీద అరెస్టు చేయడం లేదా ఎన్ కౌంటర్ చేయడం లాంటి చర్యలకు పాల్పడే పోలీసు యంత్రాంగం కేంద్ర మంత్రి తనయుడి విషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉంటుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన అత్యాచార నేరస్తున్ని రక్షించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగానే నిరసన వ్యక్తం చేసిన వారిని అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారని వారు విమర్శించారు. కేసును మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధితులను పిలిపించుకొని బెదిరించాడని, తన కుమారుడి రక్షణ కోసం నేరాన్ని మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి హోదాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని అధికారంలో ఉన్నటువంటి వారి యెడల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. బండి భగీరథ్ ని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు పూనుకోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాముల మోహన్ రావు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరి, ప్రసన్న, శ్రీకాంత్, జానారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ

**ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం వేళల్లోనే పనులు**



కేశంపేట, నేటి శుభోదయం: మండలంలోని భైరఖాన్‌పల్లి గ్రామంలో ఫార్మేషన్ రోడ్డు పనులు, కొత్తపేట మరియు భోధనంపల్లి గ్రామాల్లో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు పనులను అధికారులు శుక్రవారం పర్యవేక్షించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి పొందాలని కోరారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా రోజుకు రెండు సార్లు హాజరు నమోదు చేయాల్సి ఉండటంతో కార్మికులు ఉదయం 5:30 గంటలకే పనులకు హాజరుకావాలని సూచించారు. ఐదు గంటల తర్వాత రెండవ హాజరు నమోదు చేసి పనులు ముగించనున్నట్లు తెలిపారు.పని ప్రదేశాల్లో తప్పనిసరిగా మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ వసతి ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మండలానికి 1,74,000 మొక్కల పెంపకం లక్ష్యంగా నిర్ధేశించామని తెలిపారు. రైతులు పండ్ల తోటలు, బౌండరీ ప్లాంటేషన్, ఈత, మునగ తదితర మొక్కల పెంపకానికి సంబంధిత కార్యదర్శులు లేదా మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈరోజు మండలంలో మొత్తం 951 మంది ఉపాధి పనులకు హాజరయ్యారని అధికారులు వెల్లడించారు.




## బండి సంజయ్ ని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి

**బండి భగీరథ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.సిపిఐఎం ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,( నేటి శుభోదయ ),మైనర్ బాలికపై జరిగిన హత్యాచారం కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి. మైనర్ బాలికపై అత్యాచారం చేసి స్వేచ్ఛగా తిరుగుతున్న బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. బండి భగీరథ విషయంలో తెలంగాణ పోలీస్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో గడ్డం స్వామి మాట్లాడారు. కేంద్ర హోం సహాయ మంత్రి కుమారుడు తన కుమార్తెను సంవత్సరకాలంగా అత్యాచారం చేస్తున్నాడని ఓ తల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేటి వరకు పోలీసులు సరైన స్థాయిలో స్పందించడం లేదని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయటం తీవ్రమైన నేరమైనప్పటికీ బండి సంజయ్ కుమారుడికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి ఆడపిల్లలపై చిన్నారులపై దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు స్వయానా కేంద్ర సహాయ హోం మంత్రి కొడుకే మైనర్ బాలికపై అత్యాచారం చేశారని అన్నారు. ఈ కేసును పక్కదోవ పట్టించేందుకు బండి సంజయ్ తనకున్న పలుకుబడిని ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే మీడియాను వ్యవస్థలను మేనేజ్ చేసిన బండి సంజయ్ న్యాయమూర్తులను సైతం కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. మైనర్ బాలికప్ అత్యాచార ఘటన నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే సంజయ్ ఆ పదవిలో ఉంటే అది సాధ్యం కాదని గడ్డం స్వామి స్పష్టం చేశారు. మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బండి సంజయ్ పాత్రపై కూడా విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు బిజెపితో ఉన్న చీకటి ఒప్పందం ఈ కేసుతో మరోసారి బట్టబయలైందని గడ్డం స్వామి అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన తెలంగాణ మహిళా మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. బండి సంజయ్ కి ఒక న్యాయం సామాన్యుడికి ఒక న్యాయం తెలంగాణలో సాగుతుందని గడ్డం స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలిక అత్యాచార ఘటనపై సిపిఐ ఎం తోపాటు అనుబంధ ప్రజా సంఘాలు ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాయని వెంటనే బండి భగీరథుని అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి నకిరేకంటి నాగరాజు ధనకొండ రాఘవయ్య కుంజా శ్రీనివాస్ అజయ్ కుమార్ ఫిరోజ్ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ డివైఎఫ్ఐ కార్యదర్శి సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవీందర్ సీనియర్ నాయకులు జె ఎల్ పి దాస్ కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూ నివారణే ఉత్తమ రక్షణ, డెంగ్యూ వ్యాధి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి


**: జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి సంవత్సరం మే 16 న “జాతీయ డెంగ్యూ దినోత్సవం”ను దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, దాని నివారణ చర్యలను విస్తృతంగా తెలియజేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొంటూ,డెంగ్యూ వ్యాధి “ఏడీస్ “దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది అని,ఈ దోమలు ముఖ్యంగా శుభ్రమైన నిల్వ నీటిలో పెరుగుతాయి అని,పగటి సమయంలో ఎక్కువగా కుడుతాయి అని,జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి, వాంతులు, చర్మంపై ఎర్రటి మచ్చలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని పేర్కొంటూ,డెంగ్యూ నివారణలో ప్రతి వ్యక్తి బాధ్యత ఎంతో ముఖ్యమని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి డాక్టర్ రామారావు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా క్రింది జాగ్రత్తలు పాటించాలిని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలిని, కూలర్లు, డ్రమ్స్, బకెట్లు, ఫ్లవర్ పాట్స్, కొబ్బరి చిప్పలు, టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా వారానికి ఒకసారి, రెండు సార్లు ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని,నీటి ట్యాంకులు ను ఎప్పటికప్పుడు మూతపెట్టాలి అని తెలిపారు. పూర్తి చేతుల దుస్తులు ధరించాలి అని,దోమల నివారణ కోసం దోమ తెరలు , దోమల నివారణ మందులు, దోమల కాయిల్స్ ఉపయోగించాలి అని,జ్వరం వచ్చినప్పుడు స్వీయ వైద్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలిని, ఆస్పిరిన్ వంటి టాబ్లెట్లు మందులు వైద్యుల సలహా లేకుండా వాడరాదు అని,పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని, ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాల్లో లార్వా నిరోధక కార్యకలాపాలు, పొగమంచు (ఫాగింగ్) కార్యక్రమాలు, ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆరోగ్య శాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.“మన ఇంటి పరిశుభ్రత -- మన ఆరోగ్య భద్రత” అనే సందేశంతో ప్రతి ఒక్కరూ డెంగ్యూ నివారణలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.జిల్లా మొత్తంలో డెంగ్యూ శాంపిల్స్ 2152, పరీక్షించగా, మూడు పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగింది అని డాక్టర్ రామారావు తెలిపారు.









## ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకలు ప్రజలకు వివరించాలి

**కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ అధ్యక్షుడు నూకం బాలరాజ్ కార్యదర్శి చిందం శ్రీశైలం రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు సిద్ధం కావాలి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 15:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావే శం గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ కార్యదర్శి చిందం శ్రీశైలంఆధ్వర్యంలో జరి గింది ఈసమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని వివిధ సమస్యలు గ్రామ శాఖ దృష్టికి తీసుకువచ్చారు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నా రు ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా ఐక్యంగా కృషి చే యాలని గ్రామశాఖ దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరా జ్ ముదిరాజ్ కార్యదర్శి చిందం శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంచేపట్టాక ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగా యో మన ప్రభుత్వం ప్రజలకోసం ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి పేద ప్రజల ను ఆదుకుంటుందో ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించి కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న ప్రజాపాలన గు రించి ప్రచారం చేయాలన్నారు అర్హులైన ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రతి కార్యకర్త కృషి చేయాలి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసు కొని అధి కారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా పని చేయాలి అన్నారు అప్పుడే మన కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు నమ్మకం ఉంటుంది అని అన్నారు పార్టీలో ఇలాంటి విభేదాలు లే కుండా అందరూ ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి రాబోయే ఎంపిటిసి జడ్పిటి సి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పనిచేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామపం చాయతీ వార్డు సభ్యుడు అనంగల్ల జగన్నాథం మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ కోరే బాబు ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల భాష గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ వెదిరె రమణారెడ్డి అంతటి రాజుగౌడ్ దాసరమోని రమేష్ ముదిరాజ్ ఉదరీ నరసింహ మారసురేష్ నాయకులు మహమ్మద్ గలాబ్ తలారి కృష్ణ ము దిరాజ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ ఎన్నుదుల సురేష్ పంబాల కిషోర్ కోరే శ్రీనివాస్ లచ్చగారి జంగారెడ్డి చీ మర్ల గణేష్ ఆమంచ జగన్ మహమ్మద్ అశ్రప్ గొరిగే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కవితా కాలేజీ లో ముగిసిన యోగా వేసవి శిక్షణ శిబిరం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో యోగా వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా చేయటం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. శరీరం చురుకుగా ఫ్లెక్సిబుల్ గా తయారవుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శారీరిక మానసిక ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. క్రమశిక్షణ పెంపొందును, శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని వివరించారు. ముగింపు కార్యక్రమంలో ఈ యొక్క శిబిరానికి డైరెక్టర్స్ అయిన యందవ రమేష్ (యోగాసన నేషనల్ జడ్జ్, నేషనల్ కోచ్) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోదండరావు (యోగ మాస్టర్ 14 సం.ల అనుభవం), కన్వీనర్ కమర్తపు గోపాల్ రావు జిల్లా యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఖమ్మం, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు, కె సీతారాములు ఇ.కిషోర్, ఎం.కోటేశ్వరరావు, ఎం సృజన, కె జ్యోతి, కల్పన,ఏ.రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మొట్ట మొదటి సారిగా ఈ యోగా శిక్షణ శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని ముగింపు సమావేశంలో పాల్గొన్న ముఖ్యఅతిథి చావా సత్యనారాయణ ప్రసాద్, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా గ్రంథాలయ జ్ఞానోత్సవం




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యా వారోత్సవాలలో భాగంగా ఎస్.ఆర్.బి.జి.ఎన్ ఆర్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జ్ఞానోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ముఖ్య వక్తగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్.రఘు ముఖ్య వక్తగా పాల్గొని గ్రంథపఠనంలో వచ్చిన మార్పులను, డిజిటల్ యుగంలో మారిన పఠన పద్ధతులను వివరించారు. తొలుత పుస్తక ప్రదర్శన ప్రారంభించి, పుస్తక సేకరణ డ్రప్ బాక్స్ ను అతిథులు ప్రారంభించారు. ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవి పాల్గొన్న ఎన్.తిర్మల్ గ్రంథాలయంతో ఉన్న అనుబంధాన్ని కళాశాల అపూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు.కవి సీతారాం మాట్లాడుతూ విద్యార్థులు , అధ్యాపకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమ సమన్వయకర్త లైబ్రరీ విభాగాధిపతి డా.పి.విజయకుమార్ ఆధ్వర్యంలో పుస్తక రచనలుచేసిన అధ్యాపకులను సన్మానించారు.తొలుత సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఎగ్జిబిషన్స్, కెరీర్ గైడెన్స్ -ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అభిరామ్ ఐ.ఏ.ఎస్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీ పరీక్షల అవగాహన, గణిత విభాగం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి సమన్వయకర్తలు డా.పి.అనిత,డా.చందాసుధాకర్, సలీం పాషా,పల్లా శ్రీ నివాస్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాహిత్యమే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి

**- ఘనంగా ఐదవరోజు విద్యా వారోత్సవాలు నాలుగు భిన్న కార్యక్రమాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సాహిత్యమే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి గా నిలిచిందని ప్రముఖ కవి విమర్శకులు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ బి ప్రసేన్ అన్నారు. ప్రజాపాలన-ప్రజాప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల తెలుగు విభాగం -ఎన్.ఎస్.ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమం -సాహిత్యం అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన జరిగిన విస్తృతోపన్యాసంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని సాహిత్య సాంస్కృతిక రంగమే పైలట్గా నిలిచిందన్నారు . ఖమ్మం లో జరిగిన తెలంగాణ రచయితల వేదిక సభలో తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ చెప్పిన రావెళ్ల వెంకటరామారావు రాసిన తెలంగాణ వీరులకు కాణాచిరా.. తొలిదశ ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని చెప్పిన అంశాన్ని పునరుద్ఘాటించారు మలిదశ ఉద్యమానికి అందెశ్రీ రాసిన జయ జయహేతెలంగాణ మాతృగీతంగా పేర్కొన్నారు ఉద్యమ సాహిత్యంలోభావజాలం ముఖ్యాంశంగా ఉంటుందన్నారు పాట వచన కవిత్వం,నవల నాటకం సినిమా అన్ని ప్రక్రియల్లో తెలంగాణ ఉద్యమ ప్రభావంతో అద్భుతమైన సాహిత్యం వెలువడిందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్ తెలుగు విభాగాధిపతి కన్వీనర్ డా.పి.రవికుమార్ ,ఐ.క్యూ.ఏసి కోఆర్డినేటర్ డా.సునంద, విభాగ అధ్యాపకులు డా.జె.అనురాధ,డా.కిరణ్ కోటమ్మ,ఎం.వి.రమణ శ్రీనివాస్ పాటు ఎన్.ఎస్.ఎస్ పిఓలు డా.ఎం.పిచ్చయ్య,డా.ధర్మయ్య వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సి ఆక్షన్ ప్లాన్ ఇంటర్వ్యూలు

నేటి శుభోదయ :కేశంపేట మండలంలోని ఎస్సి నిరుద్యోగ యువతి, యువకులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సి కార్యాచరణ ప్రణాళిక 2025-26 కింద వివిధ ఉపాధి అవకాశాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రకటించింది. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 3, ఎస్సి డెవలప్మెంట్ (ఎస్సిపి) డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రవాణా రంగంలో ఈవీ టూ వీలర్, త్రీ వీలర్ వాహనాలు, వ్యవసాయ రంగంలో సోలార్ పంపుసెట్లు, అలాగే రెండు పాడి పశువుల యూనిట్లకు సంబంధించి ఆక్షన్ ప్లాన్ విడుదలైంది. ఓబీఎంఎంఎస్ తెలంగాణ పోర్టల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ రోజు ఉదయం 11 గంటలకు కేశంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ అప్లికేషన్ కాపీతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు తీసుకురావాలని సూచించారు.సోలార్ పంపుసెట్ పథకానికి కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని, పాడి పశువుల యూనిట్ కోసం పావు ఎకరా భూమి తప్పనిసరిగా ఉండాలని అధికారులు తెలిపారు. గిగ్ కార్మికులు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిన మోదీ

**(బీ జె పి) ప్రభుత్వం. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పెద వర్గాలపై భారాలు వేసి నడ్డి విరిసిన మోడీ ప్రభుత్వ విధానాలను ఎండ గట్టాలని కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీసెల్, పెట్రోల్ ధరలు పెంచి మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని,ప్రజలకు నిత్యావసర వస్తువుగా మారిన డీసెల్, పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ నూతి.అదే విధంగా నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీ మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విమర్శించారు. ప్రశ్నా పత్రాల లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో యువత భవితవ్యం పై ప్రభావం పడుతున్నదని,26 లక్షల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని, ఎంతో మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాల కోర్చి పిల్లలను చదివించారని, వారి ఆశలు నిరాశల చేసి దేశ విద్యార్థుల భవితవ్యం అంధకారంగా మార్చారని భవిష్యత్ లో తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా

**బినిర్ధవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్**



కేశంపేట,నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పినమోని లలితకు రూ.60,000, ఆకుల చంద్రకళకు రూ.48,500, సిల్వేరు రవికుమార్కు రూ.30,500, సయ్యద్ ఇక్బాల్కు రూ.20,500 మొత్తాల చెక్కులను గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు .అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తోందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఈ చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు.లబ్ధిదారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సఫూర ఆమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రమేష్ నాయక్, చెన్నయ్య, రిజ్వానా బేగం మోహిజ్తో పాటు గ్రామ నాయకులు దిద్దెల జంగయ్య, ముత్యాలు, ఖాజాపాషా, కమ్మరి రవి, మల్లేష్, రాజేందర్, అజహర్, రమేష్, సాదిక్, బాల్రాజు, కారోబార్ శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటం బహుకరించిన అభిమాని మునగాల బాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఖమ్మం మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు, 19వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మునగాల బాలు తుమ్మల చిత్ర పటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధే ధ్యేయంగా ప్రజా శ్రేయస్సే పరమార్ధంగా విశేష సేవలందించిన తుమ్మల సంపూర్ణ ఆయురారోగ్యాలతో వుండాలని ఆకాంక్షించారు.

## అమరజీవి కామ్రేడ్ బ్రహ్మయ్య.... సంస్కరణ సభ

**ముఖ్య అతిథి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతిని ధి మే 15:యాచారం మండల కేంద్రంలో కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య స్థూపం ఆవిష్కరణ సంస్కరణ సభ డి ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొన్నారు.ముందుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్థూపం ఆవిష్కరణచేసి. సభలోప్రసంగించారు.కామ్రేడ్బ్రహ్మయ్యసిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షులుగా కార్మికుల కోసం కర్షకుల కోసం పేద ప్రజల కోసం నిరంతరం పోరాడాడు.బ్రహ్మయ్య ప్రజలలో చిరకాలం నిలిచిపోయారని అన్నారు. ఆయన మన ముందు లేకపోవడం చాలా బాధాకరమన్నారు ఆయన ఆశ సాధన కోసం ఏదైతే పని చేశారు ఆశ్రయం కోసం మీరందరూ పోరాడాలని అన్నారు. అదేవిధంగా దేశ రాష్ట్ర రాజకీయాలు చూస్తే మతతత్వ శక్తులు పెరిగిపోయి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తున్న, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బండి భగీరథ కేంద్ర మంత్రి అయినటువంటి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై పోక్సో కేసు అయినా సంఘటన అందరికి తెలిసిందే కానీ ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం రాజ్యాంగాన్ని నీరు కారుస్తూ రాజ్యాంగాన్ని రక్షించవలసిన పోలీసులచే భగీరథుని తప్పించాలని ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా కఠినమైన చర్యలు తీసుకొని మైనర్ బాలిక వాళ్ళ కుటుంబ సభ్యులకి న్యాయం చేయాలని కోరారు.లేదంటే దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మహిళల పైన పెద్ద ఎత్తున అత్యాచారాలు జరుగుతున్నాయా అన్నారు. కులాల వారిగా మతాలవారీగా విభజించి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారా అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డిజిల్లాకార్యదర్శి పగడాల యాదయ్య ,జిల్లాకార్యదర్శి వర్గసభ్యులుబోడ సామేల్డి రామచందర్ ఈ నరసింహడి, జగదీష్చంద్రమోహన్, జిల్లాకమిటీసభ్యులు అంజయ్య,రావుల జంగయ్య,పి జగన్, సిహెచ్ జంగయ్య ,డి కిషన్,గోరంకెల్ నరసింహ,మండల కార్యదర్శి సభ్యులు జంగయ్య, మండల కమిటీ సభ్యులు, పెద్దయ్య తావు నాయక్, జంగయ్య, వినోద్, పి వెంకటయ్య, లాజర్, జగన్, బాలరాజ్, విప్లవకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**ఆహార భద్రత అధికారి శరత్.**

**భద్రాచలంలోని హోటళ్లు, బిర్యానీ పాయింట్లపై ఆకస్మిక తనిఖీలు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,( నేటి శుభోదయ ),భద్రాచలంలో అందిన ఫిర్యాదు మేరకు పలు హోటళ్లు, బిర్యానీ పాయింట్లలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ తనిఖీలలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాలల నిర్వహణ, నిల్వ విధానాలు, లైసెన్సుల అంశాలను పరిశీలించినట్లు తెలిపారు .తనిఖీల సందర్భంగా కొన్ని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు సరైన లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత యాజమాన్యాలకు ఒక వారం గడువులోగా లైసెన్సులు పొందాలని సూచించారు. అలాగే హోటల్ ప్రాంగణాలు, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.పరిశుభ్రత లోపాలు గుర్తించిన హోటళ్లకు ఒక వారం గడువు ఇచ్చినట్లు, అనంతరం మళ్లీ తనిఖీలు నిర్వహించి పరిస్థితులను సమీక్షిస్తామని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలలో భాగంగా అధికారులు 3 యాక్ట్ నమూనాలు, 9 సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలకు విశ్లేషణ నిమిత్తం పంపించినట్లు తెలిపారు. నివేదికలు వచ్చిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని అన్నారు .ప్రజలకు నాణ్యమైన, సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ప్రజలు మెచ్చిన నాయకుడు = దేశపాగ నరసింహ

ప్రజలు మెచ్చిన నాయకుడు  ఇచ్చిన మాట తప్పని సేవకుడు= సర్పంచ్ దేశపాగ నరసింహ





( నేటి శుభోదయ మహేశ్వరం మే 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. ఈ మధ్యకాలంలో చాలామంది మహిళలకు అలాగే పురుషులకు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి పుస్తె మెట్టెలు ఇచ్చి ప్రజలలో ఒక్కడిగా నిలిచాడు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తూ గ్రామంలో ఎలాంటి సమస్యలున్న అడిగిన వెంటనే స్పందిస్తున్న సర్పంచ్.. కల్వకుల్ కిరణ్ కు పుస్తె మెట్టెలు కానుకగా బహుకరించడం జరిగింది అదేవిధంగా సంఘం మైసయ్య కు పుస్తెమెట్టలు కానుకగా బహుకరించడం జరిగింది ఈ విధంగా గ్రామంలో చాలా మందికి ఇవ్వడం ఇవ్వడంతో.. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు. అందుబాటులో ఉన్న లేకున్నా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో.. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ కాశకోని జగదీష్ గౌడ్ దంపతులు మాజీ వార్డు సభ్యులు మరియు కల్వకోల్ జంగయ్య కల్వకోల్ మహేందర్ 4వ వార్డు నెంబర్ గోరి చంద్రయ్య కర్రే సత్తయ్య హబీబ్ సమక్షంలో ఈ యొక్క పుస్తెమెట్టెలు అందజేయడం అని ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు తెలియజేశారు

## యూఏఈకి భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

: భారత దేశ ప్రధాని మంత్రి మోదీ



అబుదాబీ, న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" స్పెషల్ కరస్పాండెంట్) ::: ప్రస్తుతం యూఏఈ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. అబుదాబీ ఎయిర్‌పోర్టులో ప్రధాని మోదీకి యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ అల్ నహ్యాన్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరు దేశాధినేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తనకు అపూర్వ స్వాగతం పలికినందుకు యూఏఈ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో యూఏఈని కూడా టార్గెట్ చేయడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఈ దాడులను భారత్ ఖండిస్తోందని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో యూఏఈ సంయమనం పాటించడం అభినందనీయమని కూడా చెప్పారు. యూఏఈలోని భారతీయుల రక్షణకు చర్యలు తీసుకున్నందుకు కూడా ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. అక్కడి భారతీయులను యూఏఈ సొంత కుటుంబంలా చూసుకుందని చెప్పారు. ఇందుకు భారత ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతోందని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ యూఏఈకి అండగా ఉంటుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ చర్చలు, దౌత్యానికే ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో భద్రమైన స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పేందుకు తాము తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఇక ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు కీలక అంశాల్లో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు, ఎల్పీజీ సరఫరా, షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు, భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ఇరు దేశాధినేతల సమక్షంలో అధికారులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. యూఏఈ తరువాత నెదర్లాండ్స్, స్వీడెన్, నార్వే, ఇటలీ దేశాల్లో కూడా ప్రధాని మోదీ పర్యటిస్తారు.

## తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల్లో రాజ్ ఆచార్యకు "డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు"




నేరెడ్ మెట్ , మే 15, ప్రభాత వార్త :తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మెడ్చల్ జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సైకాలజిస్ట్ రాజ్ ఆచార్యకు ప్రతిష్టాత్మక "డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు" ప్రదానం చేశారు. ఈ అవార్డును మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందజేయడం విశేషం. ఈ సందర్భంగా రాజ్ ఆచార్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో సైకాలజిస్టుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం, కుటుంబ సమస్యలు, యువతలో పెరుగుతున్న వ్యసనాలు, ఆత్మహత్యలు, హత్యలు వంటి అనేక సామాజిక సమస్యలను అరికట్టడంలో సైకాలజిస్టుల సేవలు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి రోజు సమాజంలో చోటుచేసుకుంటున్న సమస్యలను విశ్లేషించి, సరైన మార్గదర్శకత్వం ఇవ్వగల సామర్థ్యం సైకాలజిస్టులకు ఉందని తెలిపారు. అలాగే ప్రతి రంగంలో సైకాలజిస్టుల సేవలు అవసరమైనప్పటికీ, ప్రభుత్వ స్థాయిలో ఇంకా వారికి తగిన గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు, సేవల వినియోగం పూర్తిస్థాయిలో లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సైకాలజిస్టుల వృత్తి పరమైన అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు డాక్టర్ ముత్యారి రామచందర్ సైకాలజిస్టులకు రాష్ట్ర స్థాయి కౌన్సిల్ ఏర్పాటు చేసి, వృత్తి పరమైన గుర్తింపు కల్పించేందుకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సైకాలజిస్టులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా అసోసియేషన్ చురుకుగా పనిచేస్తోందని తెలిపారు. యువ సైకాలజిస్టులు, సైకాలజీ విద్యార్థులు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ సభ్యత్వం తీసుకొని, సంస్థ నిర్వహించే అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని రాజ్ ఆచార్య పిలుపునిచ్చారు. అసోసియేషన్‌లో చేరదలచిన వారు రాజ్ ఆచార్యను 9059958271 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

## నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్రం వైఫల్యం

-- ఎన్‌టీఏను రద్దు చేయాలి

డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ లీకేజీ ప్రభుత్వమా

నీట్ పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

టీపీసీసీ జనరల్ సెక్రటరీ, డాక్టర్స్ సెల్ : డా.వీరన్న నాయక్



మహబూబాబాద్ / నేటి శుభోదయ : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షలలో వరుసగా జరుగుతున్న అవకతవకలు దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, డాక్టర్స్ సెల్ నాయకుడు డా. వీరన్న నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ ఆరోపణలు వెలుగులోకి రావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన సుమారు 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని పేర్కొన్నారు. వరుసగా పరీక్షా పత్రాలు లీక్ అవుతుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. 2024లో కూడా నీట్ పరీక్షల నిర్వహణపై వివాదాలు తలెత్తిన విషయాన్ని గుర్తుచేస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ లీకేజీ ప్రభుత్వమా?" అని ప్రశ్నించారు. 180 ప్రశ్నలు లో 135 ప్రశ్నలు వరకు లీక్ అయ్యాయన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ఘటనపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఎన్‌టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)ను వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన కొత్త పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గౌతమికి పరామర్శ.. పండ్లు అందజేత

చిన్నగూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్



చిన్నగూడూరు/నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం మేగ్యాతండా గ్రామానికి చెందిన బాదావత్ గౌతమి భర్త సిరి ఇటీవల చిన్న సర్జరీ చేయించుకోవడంతో, ఆమెను చిన్నగూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూగులోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా గౌతమి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రక్షణ కరువైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు

వడగళ్ల వానతో తడిసి ముద్దైన ధాన్యం. హమాలీల కూలి డబ్బులు చెల్లించని

ఐకెపి.ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 15:యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు చేస్తున్నారు ఖర్చు డబ్బులు ఇవ్వలేదని ధాన్యం ఎత్తివేత ఆపడం చేత ఈరోజు వడగళ్ల వానకు రైతు ధాన్యం తడిసి ముద్దయి అయోమయంలో రైతన్నలు వెంటనే చింతపట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు సెంటర్ ని మార్చాల్సిందిగా రైతులు వేడుకుంటున్నారు. రక్షణ లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న ఐకెపి యాజమాన్యం. ఆరుకాలం కష్టపడ్డ రైతుకు వడగళ్ల వానతో కన్నీరు మున్నీరైతున్న రైతన్నలు ఉన్న మద్దతు ధర కాస్త తగ్గుతుంది అని గూడు పెట్టుకుంటున్నా రైతులు సకాలంలో హమాలీలకు వాళ్ళ కూలి డబ్బులు గనక చెల్లించి ఉంటే ఇంత మంది రైతుల ధాన్యం తడిసి ముద్ద అయ్యేది కాదని దీని బాధ్యత ప్రభుత్వమే తీసుకునే బాధ్యత రైతులను ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్న రైతులు వరి ధాన్యం తడిసి ముద్దయినందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బాధిత రైతుల డిమాండ్ తదితర బాధిత రైతులు పాల్గొన్నారు.



## పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి


... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి




మహబూబాబాద్ / నేటి శుభోదయ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో శుక్రవారం ఐదవ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి సమాజాన్ని వెలిగించండి అని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని సంపాదించాలని మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో , గ్రంథాలయ పాఠకులకు కావలసిన వసతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పాఠకులు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు, సమాజ అభివృద్ధి కి విద్య ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, సీనియర్ పాఠకుడు టీవీ రామనర్సయ్య, డిఎస్ఓ అప్పారావు , ఏ సి జి, మందుల శ్రీరాములు, ఏ ఎస్ సి సంతోష్, ముక్క లక్ష్మణరావు, నరసింగ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ గ్రంథపాలకులు, జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్ ,భూలక్ష్మి, యాదమ్మ బాబా , పుస్తక ప్రియులు , పాఠకులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉదయనిధి స్టాలిన్‌పై ఫిర్యాదు

మత భావాలు దెబ్బతిన్నాయిఅన్న.డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



వికారాబాద్ మే 15 నేటి శుభోదయ:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సనాతన ధర్మాన్ని అవమానించే వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ ఉదయనిధి స్టాలిన్‌పై ఫిర్యాదు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధంగా ఫిర్యాదులు ఇవ్వాలని సనాతన ధర్మ అనుచరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంపై చేసినట్లు ప్రచారం జరుగుతున్న వ్యాఖ్యలు కోట్లాది మంది విశ్వాసుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు. ప్రజా వేదికలు, వార్తా మాధ్యమాలు మరియు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న ప్రకారం సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనే వ్యాఖ్యలు చేయడంతో పాటు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులతో పోల్చినట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మం భారతదేశంలో కోట్లాది మంది అనుసరించే ప్రాచీన ఆధ్యాత్మిక సంప్రదాయం అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు మతపరమైన మనోభావాలను కించపరచడమే కాకుండా సమాజంలో విభేదాలను పెంచే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మత సామరస్యాన్ని భంగపరచడం, వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచడం, మత విశ్వాసాలను అవమానించడం మరియు సామాజిక అశాంతికి దారితీయవచ్చని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే హక్కు ఉందని గుర్తు చేశారు. కాబట్టి ఈ అంశంపై తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో సుధాకర్ ఆచారి, రాములు, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, మాదవి, రాఘవేందర్, ప్రవీణ్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,( నేటి శుభోదయ ),జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ సమక్షంలో ఈ రోజు జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం నిర్వహించబడింది. సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు అందజేయబడినవి. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే గర్భిణీలు బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సి హెచ్ ఓ నాగభూషణం ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక కోట ద్వారా- గృహాలను కేటాయించాలి

కూడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి.




హనుమకొండ జిల్లా ప్రతినిధి: నేటి శుభోదయం; మే 15: నిరంతరం ప్రజల మధ్యలో గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న తనకు ప్రత్యేక కోట ద్వారా కొన్ని గృహాలను తనకు కేటాయించాలని వరంగల్ కూడా చైర్మన్ ,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకారాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్(టిజిహెచ్ సిఎల్) ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , గృహ నిర్మాణ ప్రగతిపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కీలక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ ,ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని కీలక విషయాలను లేవనెత్తారు. గత 15 సంవత్సరాలకు పైగా నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో బలమైన పరిచయాలు, ప్రజాదరణ కలిగి కలిగి ఉండటం, ప్రజా సమస్యలపై తనకున్న అవగాహనను వివరించారు. నిరంతరం పార్టీ కోసం, ప్రజల కోసం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తలు, నిరుపేదల అవసరాలను గుర్తించి, తనకు కూడా ప్రత్యేక కోటా ద్వారా కొన్ని ఇండ్లను కేటాయించాలని, తద్వారా నిజమైన లబ్ధిదారులకు మరింత వేగంగా న్యాయం చేసే అవకాశం ఉంటుందని మంత్రి కి విజ్ఞప్తి చేశారు.

## "కోమా"లో ఉన్న పేషెంట్ కు అరుదైన శస్త్ర చికిత్స

ప్రాణాలు కాపాడిన ప్రముఖ యశోద హాస్పిటల్ వైద్యులు.

వివరాలు వెల్లడించిన ప్రముఖ న్యూరో సర్జన్ కె.ఎస్.కిరణ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :రోడ్డు ప్రమాదం జరిగి కోమాలోకి వెళ్లిన పేషెంట్ కు సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన వైద్యులు. దీనికి సంబంధించిన వివరాలను యశోద ఆసుపత్రి ప్రముఖ న్యూరో సర్జన్ కె.ఎస్.కిరణ్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కె.ఎస్.కిరణ్ మాట్లాడుతూ....శస్త్ర చికిత్స సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన సుద్ధులం గ్రామనికి చెందిన జక్కు ప్రశాంత్(35) గత సెప్టెంబర్ మాసంలో విధులు నిర్వహించుకొని బైక్ పై ఇంటికి వెళుతున్న సమయంలో రోడ్డుపైన కుక్క అడ్డం వచ్చి కింద పడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో తలకు,ముఖానికి తీవ్ర గాయాలై కోమలోకి వెళ్లాడన్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తీసుకువచ్చారన్నారు. రెండు నెలలు కొమలో ఉన్న పేషెంట్ ని అత్యాధునిక పరికరాలతోటీ సిడి,(ట్రాన్స్ క్లీనల్ డాప్లర్),ఐసిపీఎం(ఇంట్రా క్రినల్ ప్రెషర్ మానిటరింగ్)ఎంఆర్ఐ,డీటిఐ,ఇమేజెస్ అండ్ పర్ఫ్యూజన్ స్కామ్స్ పలు రకాల శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. రెండు నెలల చికిత్స అనంతరం రోగి సంపూర్ణ ఆరోగ్యంగా బయటపడ్డారన్నారు. గ్రేడ్ త్రి హెడ్ ఇంజురీ కారణంగా పేషంటు ప్రమాదం జరిగిన వెంటనే కోమలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రేడ్ వన్,గ్రేడ్ 2 ప్రమాదాలు స్వల్ప గాయాలతో ప్రాణాపాయ స్థితి నుండి బయట పడవచ్చని గ్రేట్ త్రీ వల్ల అత్యంత ప్రమాదకరం కావడంతో అత్యాధునిక పరికరాలతో చికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి ప్రయాణం చేస్తే ప్రమాదం జరిగిన ఎలాంటి ప్రాణహాని ఉండదన్నారు. అనంతరం పేషంట్ జక్కు ప్రశాంత్ మాట్లాడుతూ....తనకు పునర్జన్మని ఇచ్చిన డాక్టర్ కె.ఎస్.కిరణ్ తనకు దైవంతో సమానం అన్నారు. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ కు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ పాల్గొన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ జ్ఞానోత్సవం




వికారాబాద్ మే 15 నేటి శుభోదయ :విద్యా వారోత్సవాల సందర్భంగా వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ జ్ఞానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పి వి గీతా లక్ష్మీ పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో గ్రంథాలయానికి సమయం కేటాయించి పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు అమూల్యమైన విజ్ఞాన గనిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు మహనీయుల రచనలు, మంచి పుస్తకాలను చదివే అలవాటు పెంచుకోవాలని, రోజూ వివిధ వార్తాపత్రికలను చదవడం ద్వారా సమాజంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల పఠనాభిరుచిని పెంపొందించేందుకు కళాశాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి తిరు నక్షత్ర వేడుకలు.



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన స్వయంభుగా వెలిసిన అద్భుత శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో24 వ తిరు నక్షత్ర వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు మేలుకొలుపు, సుప్రభాత సేవ మొదలైన పూజా కార్యక్రమాలు స్వామివారి కి 108 కలశాల తో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారు మ్రోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ముందుగా శ్రీ వీరభద్ర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.



## మహిళలకు అండగా సఖి కేంద్రాలు

**సంక్షోభంలో నమ్మకమైన ఆశ్రయం,**




వికారాబాద్ మే15 నేటి శుభోదయ :క్లిష్ట పరిస్థితుల్లో మనోధైర్యం కోల్పోయి తీవ్ర నిర్ణయాలకు వెళ్లే మహిళలకు సఖి కేంద్రాలు బలమైన అండగా నిలుస్తున్నాయి. కుటుంబ సమస్యలు, హింస, వేధింపులు వంటి పరిస్థితుల్లో బాధిత మహిళలకు ఒకే చోట సమగ్ర సేవలు అందిస్తూ జీవితాలను తిరిగి నిలబెట్టేందుకు ఈ కేంద్రాలు కృషి చేస్తున్నాయి.నిర్భయ ఘటన అనంతరం ప్రారంభమైన సేవలుఢిల్లీ నిర్భయ ఘటన తరువాత మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 2013లో సఖి కేంద్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించబడాయి. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కేంద్రాలు దేశవ్యాప్తంగా విస్తరించాయి.ఒకే చోట సమగ్ర సహాయం లక్ష్యంబాధిత మహిళలకు వేగంగా, సమర్థంగా సహాయం అందించేందుకు అన్ని అవసరమైన సేవలను ఒకే చోట అందించడం సఖి కేంద్రాల ప్రధాన ఉద్దేశ్యం. ఆపదలో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తోంది.అందిస్తున్న సేవలుసఖి కేంద్రాల్లో బాధితులకు కౌన్సిలింగ్, న్యాయ సలహాలు, వైద్య సేవలు, పోలీసు సహాయం, తాత్కాలిక వసతి వంటి ముఖ్య సేవలు అందిస్తారు. సమాచారం అందిన వెంటనే వాహనం ద్వారా వెళ్లి బాధితులను రక్షించి కేంద్రానికి తీసుకువచ్చి అవసరమైన సహాయం అందిస్తారు.అత్యవసర సహాయం -- 181 మహిళా సహాయవాణిఆపదలో ఉన్న మహిళలు 181 సహాయవాణి ద్వారా నేరుగా సంప్రదించవచ్చు. పోలీస్ స్టేషన్ లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందినా వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు సహాయం అందిస్తున్నారు.మిషన్ శక్తి ద్వారా విస్తరణదేశంలోని ప్రతి జిల్లాలో మిషన్ శక్తి పథకం కింద సఖి కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి కేంద్రంలో సుమారు పదమూడు మంది సిబ్బంది 24 గంటలు సేవలు అందిస్తున్నారు.కుటుంబ వివాదాల పరిష్కారంలో కీలక పాత్రగృహ హింసకు సంబంధించిన కేసులు అధికంగా రావడం గమనించబడుతోంది. ఇలాంటి సందర్భాల్లో దంపతులకు వేర్వేరుగా మరియు కలిసి కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యల మూలాలను తెలుసుకుని తగిన సూచనలు అందిస్తూ కుటుంబాలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నారు.మహిళల భద్రతకు నమ్మకమైన నిలయంసఖి కేంద్రాలు మహిళలు, బాలికలు శారీరక మరియు మానసిక హింసల నుంచి రక్షణ పొందేందుకు నమ్మకమైన ఆశ్రయంగా నిలుస్తున్నాయి. అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ సేవల గురించి ప్రజలకు తెలియజేస్తూ మరింత మంది మహిళలు ముందుకు రావాలని పిలుపునిస్తున్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా చేస్తాం..! సీపీ -సన్‌ప్రీత్ సింగ్.



రైతులు ముఖ్యంగా లారీలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని రైతులకు లారీలు అందుబాటులోకి తీసుకు వస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న తీరును ఆయన స్వయంగా పరిశీలించారు.ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను సీపీ నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన సీపీ, లారీల సమస్యను జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ తో పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ కు ఘన స్వాగతం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :సమాచార హక్కు చట్టం - 2005 పై పీఐఓలకు,ఏపీఐఓలకు,అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన సదస్సుకు హాజరైన రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డికి,కమిషనర్లు దేశాల భూపాల్,పీ.వీ.శ్రీనివాస్ రావులకు జిల్లా అధికారులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి నేతృత్వంలో ఆ సంఘం నాయకులైన కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,సతీష్,ప్రభు తదితరులు పూల మొక్కలు అందించారు.

## వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.వనమా రాఘవేందర్...అధికారులతో రైస్ మిల్లర్లు దళారులు కుమ్మక్కు. వనమా రాఘవేందర్...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,( నేటి శుభోదయ),కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం పెనుగడప వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు.పెనుగడప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం రైతులతో మాట్లాడిన వనమా రాఘవేందర్ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వరి ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం అక్కడున్నటువంటి ప్రభుత్వ అధికారినితో మాట్లాడగా మాపై అధికారులతో మాట్లాడవలసిందిగా అధికారిని, కోరగా అందుబాటులో అధికారులు లేని పక్షంలో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు సరిత గతిన చేయాలని కోరారు, అనంతరం కార్యక్రమాన్ని, ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను చిన్న చూపు చూస్తుందని రైతుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తుందని అదేవిధంగా రైతులకు యూరియా పంపిణీ విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని కరెంటు 24 గంటలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతూ ఇవ్వాలా వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా అదే విధంగా ప్రవర్తిస్తూ కోతలు పెట్టి అప్పటికి దాన్యం కొనుగోలు చేస్తామని నెల రోజులుగా చెబుతూ ఇప్పటివరకు



ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అకాల వర్షం పడితే రైతుల దుస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి టైం కు యూరియా అందించి కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటుచేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కెసిఆర్ కెసిఆర్ ది అని గుర్తు చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,లేనియెడల రైతుల పక్షాన మా బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, బి ఆర్ ఎస్ (38) వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, హమీద్, నరేందర్, చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్, ఉర్దూగా మాజీ చైర్మన్ అన్వర్ పాషా, రుక్మందర్ బండారి, వేముల ప్రసాద్, అమ్ముల వేణు, మాజీ సర్పంచ్ మోతి, శివ, శ్రీకాంత్, బత్తుల శీను, కన్ని, హైమద్, బొందుగుల శ్రీధర్, సురేందర్, పావులూరు చంద్రయ్య, ముత్యాల ప్రవీణ్, పిల్లి కుమార్, బట్టు మంజుల, పాషా, కాజా, లచ్చిరాం, మనోజ్, వినోద్,భూపతి శ్రీను, సయ్యద్ జానీ, కాళీ, కాపు శ్రీకాంత్, ఇర్ఫాన్, యూనిరి రాజేష్,ముదిగుల శివ, నూతన్, జగడం కిరణ్, జూపెల్లి దుర్గాప్రసాద్, వాసు మల్ల గౌతం, ఎస్ కే అహ్మద్ ఎస్కే అహ్మద్, అప్సర్ జహ 1వ వార్డు మెంబర్, తగరం శీను, విడగొట్టి మహేష్, వినగంటి శ్రీను, బషీర్ భాష, యాకూబ్ గోరి, పావురాల పుల్లయ్య, కట్టా వెంకన్న, పోతురాజు సతీష్, కట్టా మహేష్, పోతురాజు శీను, కట్ట నాగమణి, పి రమణ, కట్టా ప్రవీణ్, కట్ట భార్గవ్, వడ్డే మనోజ్, యూసఫ్ ఖాన్, ఈ రాంబాబు, తగరం రాంబాబు, ఉరుపెట్టి పుల్లయ్య, మంగళగిరి రామకృష్ణ, పింగళి శ్రీను, తదితరులు పాల్గొన్నారు




## కార్పొరేటర్ టికెట్ ఇప్పిస్తానని మోసం చేసిన బీజేపీ నాయకుడు

**జిల్లా అధ్యక్షునికి ఫిర్యాదు చేసిన బాధితురాలు.**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న సమయంలో బీజేపీకి చెందిన మరో నేతపై ఓ మహిళ బాధితురాలు ఫిర్యాదు చేసింది.గత కార్పొరేషన్ ఎన్నికల్లో 49వ డివిజన్ కార్పొరేటర్ గా టికెట్ ఇప్పిస్తానని బీజేపీ నాయకుడు బుస్సాపూర్ శంకర్ లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితురాలు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారికి ఫిర్యాదు చేశారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాధితురాలు జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదు కాపీని చర్యల నిమిత్తం రాష్ట్ర కమిటీకి పంపిస్తానని తెలిపారు.దీనికి సంబంధించిన వివరాలు బాధితురాలి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి కార్పొరేషన్ ఎన్నికలలో బీజేపీ పార్టీ తరపున టికెట్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయలాని 49 వ డివిజన్ కు చెందిన మిర్యాల్కర్ గీత జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ కులాచారి ని కోరారు.49 వ డివిజన్ నుండి కార్పొరేషన్ ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ వచ్చినందున,పోటీ చేయాలని భావించింది,ఆ సమయంలో బీజేపీ పార్టీ నాయకులు బుస్సాపురం శంకర్ పరిచయం కావడంతో,అతను తన వద్దకు వచ్చి మీరు 49వ డివిజన్ నుండి పోటీ చేయాలని భావిస్తున్నారా,మీకు బీజేపీ పార్టీ నుండి టికెట్ ఇప్పిస్తాను,అందుకు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పారన్నారు,నేను అతని మాటలు నమ్మి,అతనికి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించానన్నారు.అంతేకాకుండా ప్రచారానికి కారుకు,ఫ్లెక్సిలు,వాల్ పోస్టర్,నమూనా బ్యాలెట్కు అదనంగా డబ్బులు తీసుకున్నాడన్నారు. నీకు టికెట్ వచ్చినట్లేనని నమ్మబలికాడన్నారు. నామినేషన్ల గడువు ముగిసే వరకు నాకు ఏదో ఒక సాకు చెప్పి కాలం గడిపడన్నారు.ఆతర్వాత చివరి క్షణం వరకు వేచి చూసిన తనకు టికెట్ రాలేదని,ఇతరులకు టికెట్ కన్ఫాం అయిందని తెలిసిందన్నారు.అతను నాకు మోసం చేయడం వలన నేను పార్టీ నుండి పోటీ చేయలేదు,చివరికి ఇండిపెండెంట్గా పోటీ చేయడానికి వీలు లేకుండా బుస్సాపురం శంకర్ నాకు కాలయాపన చేసి మోసం చేశాడాన్నారు.అతను కోరిన విధంగా సర్టిఫికేట్ కాపీలు ఇచ్చనన్నారు.ఈ హడావిడిలో నా ఓరిజినల్ పదవ తరగతి సర్టిఫికేట్ పోయిందన్నారు.దీంతో నేను చెల్లించిన మొత్తం రూపాయలను నాకు ఇవ్వాలని అడిగితే అతను,రేపు మాపు అంటూ కాలం సాగదీస్తున్నాడన్నారు.గత కొన్ని రోజుల క్రితం నేను గట్టిగా నిలదీసి నా వద్ద తీసుకున్న డబ్బులు చెల్లించమని అడిగితే నేను ఒక్క రూపాయి కూడా ఇవ్వను ఏమి చేసుకుంటావో చేసుకపో అని బెదిరిస్తున్నాడు.అంతేకాకుండా ఇట్టి విషయం ఎక్కడ చెప్పినా నా అంతు చూస్తానని బుస్సాపురం శంకర్,అతని తమ్ముడు ఇద్దరు కలిసి నన్ను బెదిరిస్తున్నారన్నారు.ఎక్కడ కలిసిన అవమానకరంగా బూతు మాటలు తిడుతున్నారని,నా వద్ద డబ్బులు తీసుకొని నాకు పార్టీ తరపున టికెట్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేయడమే కాకుండా,డబ్బులు అడిగినందుకు నన్ను బూతు మాటలు తిట్టి,అంతు చూస్తానని బెదిరించిన బుస్సాపురం శంకర్ పై చట్టరీత్య చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తనను మోసం చేసిన బుస్సాపూర్ శంకర్ పై సంబంధిత రెండవ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు స్పందించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై జిల్లా అధ్యక్షుడితో పాటు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త కు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.



## సమాచార హక్కు చట్టంతో పారదర్శకత,జవాబుదారీతనం

**రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి . ఆర్.టీ.ఐ చట్టంపై పీఐఓలు,ఏపీఐఓలకు అవగాహన సదస్సు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పిస్తూ,పారదర్శకత,జవాబుదారీతనాన్ని పెంపొందించడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం - 2005 పై పీఐఓలకు,ఏపీఐఓలకు,అన్ని శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా,సమాచార కమిషనర్లు పీ.వీ.శ్రీనివాస్ రావు,దేశాల భూపాల్ లు హాజరయ్యారు.జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ....ప్రజాస్వామ్య దేశంలో సమాచారం అందుబాటులో ఉంటేనే ప్రజలకు ఉపయోగమని,ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును సమాచార హక్కు చట్టం ద్వారా కల్పించబడిందని గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం ప్రజలకు సంబంధించినదే అయినందున దానిని వారికి తెలుపడంలో అలసత్వ వైఖరి తగదని హితవు పలికారు.ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని సూచించారు.ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని 2 షెడ్యూళ్ళు,6 చాప్టర్లు,31 సెక్షన్ల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు సంబంధించి పీ.ఐ.ఓలు,ఏ.పీ.ఐ.ఓల సందేహాలను నివృత్తి చేశారు.థర్డ్ పార్టీ ఇన్ఫర్మేషన్,వ్యక్తిగతంగా అడిగే సమాచారం,ఇవ్వవలసిన సమాచారం,ఇవ్వకూడని సమాచారం,తదితర వాటి గురించి సవివరంగా తెలియజేశారు.ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి




చెప్పారు.సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు ప్రతి పౌరునికి ఉండడంతో పాటు,రికార్డులను,క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించే అధికారం కూడా ఉందని తెలిపారు.పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా,సమాచార హక్కు చట్టం,సెక్షన్ 4(1)బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చేలా అధికార యంత్రంగాలు సమాయత్తం కావాలని సూచించారు.పబ్లిక్ అథారిటీ బాధ్యతలు,విధులు,నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4(1) బి రిజిస్టర్లను అప్డేట్ చేసుకోవాలని,వీటన్నిటిని ప్రజలకు తెలిసేవిధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం లక్ష మందికి సమాచారం అందించడం జరిగిందని తెలిపారు.మరో 15000 వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వస్తున్నాయని వివరించారు.ఇప్పటివరకు 20 జిల్లాలలో రాష్ట్ర సమాచార కమిషన్ పర్యటించిందని,సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న పాత కేసులు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని అన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకున్న సమాచారాన్ని పొందే అవకాశం ఉన్నందున పిఐఓలు,అధికార యంత్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని అన్నారు.రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ..సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రంగాలు,పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.1766 లోనే స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం అమలు ప్రారంభమైందని,2005 సంవత్సరంలో భారతదేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు.అయినప్పటికీ ప్రపంచ దేశాల పరంగా చూస్తే ఆర్.టీ.ఐ అమలు విషయంలో భారతదేశం 4వ స్థానంలో ఉందని,దీని అమలును మరింత సమర్ధవంతంగా చేస్తూ మన దేశాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాచార కమిషనర్ పీ.వీ.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ....సమాచార హక్కు చట్టం అమలు,ఉద్దేశ్యాలు,4(1)ఎ కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగాలపై ఉందని సూచించారు.సమాచార హక్కు చట్టంలోని 6(3) కింద దరఖాస్తును చక్కగా చదివి ఆకళింపు చేసుకోవాలని,ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సరైన రీతిలో స్పందిస్తే సెకండ్ అప్పీలేట్ అథారిటీ వరకు అప్పీల్స్ అన్నారు.సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులు అనగానే అనేక మంది ఆందోళనకు గురి అవుతారని,ఎలాంటి అనుమానాలు,అపోహలకు గురి కాకుండా దరఖాస్తుదారు కోరిన మేరకు రికార్డులలో ఉన్న సమాచారాన్ని అందించాలని సూచించారు.ఈ సందర్భంగా పలు పెండింగ్ కేసులను ఆర్.టీ.ఐ కమిషన్ చీఫ్ కమిషనర్,కమిషనర్లు పరిశీలించి పరిష్కరించారు.కాగా,సదస్సుకు హాజరైన రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డికి,కమిషనర్లు దేశాల భూపాల్,పీ.వీ.శ్రీనివాస్ రావులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.సదస్సులో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్,డీ.ఎఫ్.ఓ సిద్ధార్థ విక్రం సింగ్,అదనపు డీ.సీ.పీ ప్రకాశ్,డీ.ఆర్.ఓ బి.గీత,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణలో అగ్రస్థానంలో నిజామాబాద్ జిల్లా

**61,442 మంది రైతులకు**

**రూ.1162.18 కోట్ల బిల్లుల చెల్లింపులు కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :యాసంగి-2026 సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.జిల్లాలో ఇప్పటికే 5.68 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు వరి ధాన్యం సేకరణ పూర్తి చేశామని వివరించారు.కేవలం ఐదు శాతం మేరకు మిగిలి ఉన్న మరో 32,797 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సైతం వేగవంతంగా వారం రోజుల్లోపు కొనుగోళ్ళు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా లారీలు,హమాలీల కొరత తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని,రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని తెలిపారు.ఈ సీజన్ లో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం కాగా,95 శాతం ధాన్యం సేకరణ పూర్తి చేశామని తెలిపారు.సేకరించిన ధాన్యం విలువ రూ.1358.20 కోట్లు కాగా,అందులో 61,442 మంది రైతులకు వారి ఖాతాలలో రూ.1162.18 కోట్ల బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయని కలెక్టర్ వివరించారు.ట్యాబ్ ఎంట్రీలలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో ఉందని,కేవలం మరో 9శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తికావాల్సి ఉందన్నారు.రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా రైస్ మిల్లులకు చేరవేసే విషయంలోనూ నిజామాబాద్ జిల్లా అగ్రభాగాన ఉందని,మిల్లర్ల నుండి 96శాతం మేర అక్నాలెడ్జ్మెంట్ పూర్తయ్యిందని వివరించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్నీ బ్యాగులు,టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని,ధాన్యం లోడింగ్,అన్ లోడింగ్ కోసం సరిపడా హమాలీలు,వెంటదివెంట ధాన్యం రవాణా కోసం తగిన సంఖ్యలో లారీలను సమకూర్చడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

## చదువుకున్నోడికి చావు దెబ్బ

## నీట్ కుంభకోణం పై యువజన కాంగ్రెస్ సమర శంఖం



( నేటి శుభోదయ మహేశ్వరం మే 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో... కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి, ఆధ్వర్యంలో....మహేశ్వరం మండల కేంద్రంలో భారీ నిరసన చేపట్టిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది..గత 10ఏళ్ల మోడీ హయాంలో దాదాపుగా 89 సార్లు పేపర్ లీకులు జరిగాయి,48 సార్లు రి ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది,నీట్ పరీక్ష రద్దు కావడం వలన దేశవ్యాప్తంగా 22 లక్షల 12 వేల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు,అదేవిధంగా పరీక్ష నిర్వహిణలో విఫలమైనందుకు ప్రధాని మోడీ,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి,లీకేజీకి కారణమైన లీకేజీ వీరుల పై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు సుభాన్ యాదవ్, ఉప్పుగడ్డ తాండ సర్పంచ్ రాజు నాయక్, గంగారం తండా సర్పంచ్ దేవేందర్, కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, మహేశ్వరం నియోజకవర్గ నాయకులు సందీప్, వరుణ్, కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య అలె కుమార్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు లాజర్, సుభాష్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకాష్,రాఘవేందర్, శ్రీశైలం, యాదగిరి, శివ,రాజు, నాగేందర్ మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల పెద్దలు పాల్గొననున్నారు..

## పీవీఎన్ కాలనీలో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



మల్కాజిగిరి, మే 15 : ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీలో సుమారు రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ స్థానిక కాలనీవాసులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో చాలా కాలంగా ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని, కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.కాలనీవాసులు మాట్లాడుతూ పాడైపోయిన రహదారుల కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రస్తుతం సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, శ్రీనివాస్‌తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్, చైతన్య, సురేష్, అరుణ, మాణిక్యరావు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



డోర్నకల్ /మరిపెడ/ నేటి శుభోదయ : మరిపెడ నుండి ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలకు పోయేటందుకు రహధారుల సౌకర్యం కలిగి ఉండడంతో అక్రమ వ్యాపారాలు దర్జాగా సాగుతున్నాయి. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఊరికి చివరగా ఉండటంతో అక్రమ వ్యాపారం చేయడానికి సరైన ప్రదేశంగా గుర్తించి ఎంచుకున్నారు. డబల్ బెడ్రూమ్ సీరియల్ నెంబర్ 13, కంచుకట్ల నాగమణి ఇంటిని అద్దెకు తీసుకొని రేషన్ బియ్యాన్ని నిల్వ చేసుకున్నారు.రెవెన్యూ అధికారులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఆ ప్రదేశాన్ని తనిఖీ చేయగా ఆ ఇంట్లో అక్రమంగా 230 బస్తాల వరకు



నిలువ చేసి ఉంచిన రేషన్ బియ్యాన్ని ఆర్ ఐ శరత్ చంద్ర,రెవెన్యూ సిబ్బందితో కలిసి పట్టుకొని సీజ్ చేశారు.అక్రమంగా నిల్వ చేసి ఉంచిన రేషన్ బియ్యాన్ని ట్రాక్టర్ ద్వారా గుండెపుడి గోదాంకు తరలించారు. అక్రమ రేషన్ ఎవరిదో కనుక్కొని వారిపై కేసు నమోదు చేస్తామని తెలియచేసిన సంబంధిత అధికారులు.

## సీనియర్ జర్నలిస్టు పందిరి వెంకట రెడ్డి పరామర్శించిన బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



కూసుమంచి, నేటి శుభోదయ ::: కూసుమంచి మండల కేంద్రంలో ఇటీవల కాలి శస్త్ర చికిత్స విజయవంతం గా పూర్తి చేసుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ పందిరి వెంకట రెడ్డి ని శుక్రవారం కలసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది. వారు త్వరగా కోలుకొని, వారి వృత్తిలో త్వరలోనే ఉత్సాహంగా పాల్గొనాలి అని ఆశించడం జరిగింది.పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకట్ రెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం

### 30 ఏళ్లుగా ప్రమాద రహితంగా ఆటో నడిపిన డ్రైవర్‌కు ఘన సన్మానం




మల్కాజిగిరి కమిషనరేట్,మే 15, : మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి బి . సుమతి ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే . రాహుల్ రెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి మార్కెట్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు, ఆటో డ్రైవర్లు, రైడర్లు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ట్రాఫిక్ ఏసీపీ తిరుమలగిరి డివిజన్ శ్రీ జి. శంకర్ రాజు పాల్గొన్న వారికి ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నిబంధనలపై సవివరంగా అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మైనర్లతో వాహనాలు నడపించడం చట్ట విరుద్ధమని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గత 30 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమాదం లేదా ఘటన లేకుండా సురక్షితంగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ శ్రీ రమణయ్యను ట్రాఫిక్ పోలీసులు ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ ఇతర డ్రైవర్లు కూడా రమణయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. సర్దార్ నాయక్, ఆర్‌ఐ ఐ.వి. రమణయ్యతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### మాయమాటలకి మోసపోవద్దని రైతులకు సూచనలు చేసిన బోధన్ శాసనసభ్యులు,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :శుక్రవారం వేల్పూర్,భీంగల్,చెంగల్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ సలహాదారులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సందర్శించారు.ఆయన వెంట రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,రమేష్ రెడ్డి,మాజీ ఎం ఎల్ సి అరికెలా నర్సారెడ్డి,సబ్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ ఉన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మన నిజామాబాద్ డిస్ట్రిక్ట్ లో వర్షాకాలం పంట ఆరు లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల పంట తీశారు,అదేవిధంగా రెండో పంట కూడా ఆరున్నర,ఏడు లక్షలు అని చెబుతున్నారు.ఇప్పటివరకు అంతటా అయిపోయినాయి,కానీ ఇక్కడ పంట కోతకు కొంచెం లేటుగా వస్తుంది కాబట్టి మొన్ననే సీఎంతో కలిసి కలెక్టర్ ఆఫీసర్స్ కన్సల్ట్ ఆఫీసర్స్ సివిల్ సప్లై ఆఫీసర్స్ వాళ్ల పనితీరును తెలుసుకోవడం జరిగింది.లారీలు అనుకూలంగా లేకపోవడం,కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి.నిజామాబాదులో కూడా రెండు మూడు రోజుల్లో అన్ని కేంద్రాల్లో కొనుగోలు అయిపోతాయి అని,మీకు దగ్గరలో గోదాం చూసాం కాబట్టి ట్రాక్టర్ ద్వారా ధాన్యాన్ని గోదాంకి పంపించండి దూరంగా ఉన్న గోదాంలోకి లారీల్లో పంపిస్తాం కాబట్టి మీరు తొందరపడకండి అని రైతులకు విజ్ఞప్తి చేశారు.రాజకీయ నాయకులు కూడా దీన్ని రాజకీయం చేయవద్దు.మన రైతులు వారికి ఏ విధంగా త్వరగా లిఫ్ట్ చేస్తే బాగుంటది అని ఆలోచించాలి ప్రెస్ మీట్ లు పెట్టడం వల్ల వచ్చేది ఏం లేదు గత రెండు సంవత్సరాలుగా నిజామాబాద్ లో ఇబ్బందులు కాకుండా అధికారులు సివిల్ సప్లై ఆఫీసర్లు రైతులు కూడా కోఆర్డినేషన్ చేస్తున్నారు.కాబట్టి అదే కాకుండా కమ్మర్పల్లిలో రెండు మూడు రోజుల్లో ధాన్యని బయటకు పంపించడానికి ప్రయత్నం చేస్తున్నాం.అదేవిధంగా మీరు ఎక్కడన్నా మట్టి,మొరం కొట్టుకోవడం,చెరువులు తీయడం వాటికి ఎటువంటి డబ్బులు కట్టే అవసరం లేకుండా ఆఫీసర్స్ కి చెప్పడం జరిగింది.ఎక్కడ టిప్పర్ కూడా ఆపవద్దు అని,అదేవిధంగా శ్రీరామ్ సాగర్ మట్టి బాగుంటుందని మీకు అవసరం ఉంటే అక్కడ నుండి తీసుకోవచ్చు డబ్బులు కట్టవలసిన అవసరం ఏమీ లేదు.కానీ మొరానికి 45,ఇసుకకి 300 రూపాయలు కట్టి పర్మిషన్ తీసుకోండి.ఎక్కడ ఎవరు ఇబ్బంది పెట్టారు సబ్ కలెక్టర్ కి ఈ సందర్భంగా చెబుతున్నాను మీరు కూడా చెరువులలో మట్టి తీయడానికి ప్రయత్నంలు చేయండి అదేవిధంగా రాష్ట్రంలో ఇన్ని ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నాం ఎక్కడ ఏ ఆఫీసర్ డబ్బులు అడగట్లేదు ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు.కెసిఆర్ ఒకరి భూమి ఒకరి పేరు మీద చేశారు.అవి అన్ని సెట్ చేస్తున్నం సాదా బై నామ భూములు కూడా చేస్తా ఉన్నాం సాదా బైనామ్ దాదాపు 90 వేలు అప్లికేషన్స్ మన దగ్గర ఉన్నాయి అవన్నీ సాల్వ్ చేస్తా ఉన్నాం కాబట్టి మీరు తొందరపడకండి ఎవరో వచ్చి ఏదో చెప్పగానే వినకుండా వాస్తవాలను గమనించి మనం అందరం వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నాం కాబట్టి అందరం కలిసి ఇంకా వ్యవసాయం ఎలా చేస్తే బాగుంటుంది వచ్చే సంవత్సరం ఒక ప్రణాళిక చేద్దాం అందరూ కలిసి 8 రకాల రైసు మనం తినడానికి పండిచాలని డిసైడ్ చేసింది గవర్నమెంట్.ఆ సీడ్ ఆఫీసర్స్ ఇస్తారు అవే వేసుకుంటే అవి ముందుగా కొనుగోలు చేయడం జరుగుతుంది కాబట్టి అలాంటి ప్రణాళిక చేస్తా ఉన్నాం పామాయిల్ పంట రైతులు నీళ్ల సౌకర్యం ఉన్న దగ్గర ఎకరానా ఆరు ఏడు టన్నులు వస్తున్నాయి 10 ఎకరాలకు ఒక మనిషి కావాలి.త్రీ ఇయర్స్ దానికి పంట రాదు దానికి మీకు సబ్సిడీ ఇవ్వాలని ఆలోచిస్తున్నం మీరు తొందరపడకండి అగ్రికల్చర్ ఆఫీసర్లకు కూడా చెబుతున్నాను ఎక్కడ ఏ పంట వేశారో తెలుసుకుని అది నాణ్యత ఉందో లేదో చూసి నాణ్యత లేకుంటే మరోసారి ఆ పంట వేయొద్దని చెప్పండి నెక్స్ట్ ఏ పంట వేయాలో కూడా సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.ఇప్పటివరకు లక్షల టన్నులు వడ్లు కొనుగోలు చేయడం జరిగింది.ఇక్కడ క్రాఫ్ లేట్ గా రావడం వల్ల లేట్ అవుతుంది తప్ప అన్ని కచ్చితంగా కొనుగోలు చేస్తాం కలెక్టర్ కూడా రైస్ మిల్లులు తిరుగుతున్నారు ఇదంతా మీకోసం చేస్తున్నాం కాబట్టి మీరు తొందర పడొద్దు అని రిక్వెస్ట్ చేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో రమణ దామోదర్ నరేందర్ మోహన్ బాలయ్య బద్దం హరి కిషన్ జల్ల జంగన్న మల్లయ్య లక్కోరా రాము మోహన్ సుభాష్ నాగుల గంగాధర్ వాడి మహేందర్ ఆత్మరామ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ డైరీ శ్రీధర్ చాకలి గంగాధర్ అమీనాపూర్ సర్పంచ్ నవీన్ వెంకటాపూర్ సర్పంచ్ నరేందర్ ఆనంద్ అక్కులూర్ మల్లారెడ్డి సతీష్ గణేష్ ధనుంజయ్ సాయినాథ్ అంజి శేఖర్ ఆశిష్ సాయి నదీమూ తదితరులు పాల్గొన్నారు...

## వరదలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణపై టేబుల్ టాప్ ఎక్సర్సైజ్

### మే 18 న బూర్గంపాడు లో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 15,( నేటి శుభోదయ),జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీఆర్పీఎఫ్ కమాండెంట్ రితికేష్ ఠాగూర్, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్‌తో పాటు డీఎఫ్ఓ, పోలీస్, రెవెన్యూ, ఎస్‌డీఆర్ఎఫ్, సాగునీటి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో



స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించబడిన నేపథ్యంలో వరదలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, సహాయక చర్యలు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో విస్తృతంగా చర్చించారు.జిల్లాలో అటవీ అగ్నిప్రమాదాల నివారణ, ప్రమాదాలు సంభవించిన సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో ఎలా స్పందించాలి, అగ్నిమాపక చర్యలను ఎలా చేపట్టాలనే అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ నెల 18న బూర్గంపాడు మండలంలో నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్‌ను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఎన్‌డిఎంఏ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## రైతు ముంగిట్లో కి శాస్త్రవేత్తల కార్యక్రమం




ఏన్కూరు, నేటి శుభోదయ ::: ఏన్కూరు మండలం నాచారం గ్రామంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమాన్ని వైరా కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర ఉద్యాన శాస్త్రవేత్త చైతన్య పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పంటల దిగుబడిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని, మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు.రసాయనిక పురుగుమందులను మోతాదు మించి వినియోగించడం వల్ల పంటల నాణ్యత దెబ్బతినడమే కాకుండా, రైతుల ఆరోగ్యంపై, పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని వివరించారు. సమగ్ర పురుగుల నివారణ పద్ధతులు (ఐపిఎం) పాటిస్తూ జీవామృతం, సేంద్రియ ఎరువులు, జీవ పురుగుమందుల వినియోగాన్ని ప్రోత్సహించాలని రైతులకు సూచించారు.పంటలలో వ్యాధులు, పురుగుల నివారణకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించాలని ఆయన తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలు ఉపయోగించడం, నీటి వినియోగంలో మితవ్యయం పాటించడం, పంటల మార్పిడి విధానాలను అనుసరించడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నరసింహారావు మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి ఆధునిక సాగు పద్ధతులను అమలు చేస్తే వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. గ్రామ సర్పంచ్ లక్ష్మి రైతులకు



ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొని శాస్త్రవేత్తలను వివిధ వ్యవసాయ సమస్యలపై ప్రశ్నించి సూచనలు పొందారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శిగా = కుండే వెంకటేష్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుండే వెంకటేష్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, గా విధులు నిర్వహించి అనంతరం.. బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా ఉన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా కుండే వెంకటేష్ కీ మహేశ్వరం మండల్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందించారు.. కుండే వెంకటేష్ మాట్లాడుతూ.. నాకు రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శిగా పదవి ఇచ్చినందుకుగాను.. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి.. వచ్చే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు

## సుజాతనగర్ మండల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 15, ( నేటి శుభోదయ), రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ లో భాగంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, రైతులకు నష్టం కలుగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేసింది.ఇందులో భాగంగానే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సంబంధిత శాఖల అధికారులతో కలిసి రైతులతో సమావేశమయ్యారు.అక్కడ పాల్గొన్న రైతులు ఎస్పీ గారికి తమ సమస్యల గురించి తెలియజేశారు.అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు సంబంధించి,ధాన్యాన్ని కప్పి ఉంచడానికి ఉపయోగించే తార్పాలిన్ పట్టాలకు సంభందించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు అండగా నిలబడాలని సూచించారు. ఏమైనా



సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులతో పాటు పోలీసు వారికి కూడా సమాచారం అందించాలని కోరారు. అనంతరం అక్కడ ధాన్యం కొనుగోలు విధానాన్ని,ధాన్యాన్ని గ్రేడింగ్ చేసే విధానాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆది నారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు రమాదేవి,రవి మరియు ఇతర శాఖల అధికారులు,సిబ్బందితో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారుద

## మంత్రి తుమ్మల కు అభినందనల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర వర్గాల నుంచి అభినందనల వెల్లువ లభించింది. శుక్రవారం మంత్రి తుమ్మల ని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నలభై ఏళ్ల ప్రస్థానం సందర్భంగా ఖమ్మం జిల్లా పలు సంఘ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా తుమ్మల ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూశ్రీ రామచంద్రుడు ఆశీర్వాదంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కింది అని తెలిపారు. ఖమ్మం ప్రజలు ఇచ్చిన గౌరవం ప్రతిష్ట కీర్తి నిలబడేలా నా రాజకీయం తప్ప తల దించే పని చేయను అని చెప్పారు. కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పేదలు బడుగు వర్గాల వారికి మా కార్యాలయం ఎదురు చూస్తుంది అని తెలిపారు. నా కోసం నా కుటుంబం కోసం పని చేయను అని తెలిపారు. నన్ను అక్కున చేర్చుకున్న ప్రజల కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తా అని తెలిపారు. శాలువాలతో బోకేలతో నాకు సంతృప్తి ఉండదు నా మనుషులు శభాష్ అనేలా పేరు తెచ్చుకుంటే నాకు సంతృప్తి ఉంటుంది అని తెలిపారు. మీరు రూమర్స్



నమ్మొద్దు, నేను మొహం మీద అనే అలవాటు, ఎందుకంటే నా మనుషులు ఇంకా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నా తపన, నిజాయితీ నిబద్ధత గల నాయకులకు ప్రజల ఆదరణ ఉంటుంది అని తెలిపారు. ప్రజా సేవలో నిజాయితీగా తుమ్మల మనుషులుగా మంచి పేరు తెచ్చుకోవాలి తెలియజేశారు.

# బండి బగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలి

**బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి.**

**ప్రజా సంఘాల డిమాండ్.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనీ,బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పి ఓ డబ్ల్యు,పి వై ఎల్,పి డి ఎస్ యు,టి యు సి ఐ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేసి,బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.పోలీసులకు నాయకులకు తోపులాట జరిగింది.ప్రభుత్వం పోలీసు వైఖరిపై ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా పిఓడబ్ల్యు,టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు కే.సంధ్యారాణి,ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ....బండి సాయి భగీరథును,బండి సంజయ్ తన పదవిని అడ్డుపెట్టుకొని కాపాడే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.పైగా మైనర్ బాలికనే దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.బండి సంజయ్ కొడుకును శిక్ష నుంచి తప్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు.రేపిస్టును శిక్షించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.ఇదే వైఖరి కొనసాగితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఫోక్సో కేసు నమోదయి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటికీ నేరస్థుడు అరెస్టు కాకపోవడం దుర్మార్గమన్నారు.సామాన్యులకు ఒక న్యాయం,నాయకులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.బండి సంజయ్ మీడియాను,సోషల్ మీడియాను,పోలీసులను,చివరకు న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తున్నాడని ఆరోపించారు.వెంటనే బండి సంజయ్ రాజీనామా చేయాలని,లేకుంటే నరేంద్ర మోడీ అతన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయి భగీరథను అరెస్టు చేసి,మహిళలకు భరోసా ఇవ్వాలన్నారు.లేనిచో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,నాయకులు సాయరెడ్డి,గంగాధర్,విఠల్,పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కే.గణేష్,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా,మహేష్ పీఓడబ్ల్యూ నాయకులు అమూల్య,మానస,పీ.డీ.ఎస్.యు నాయకులు అషూర్ నసీర్ సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# 3828.150 మెట్రిక్ టన్నుల మక్కజొన్నల తరలింపు

**... జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



మహబూబాబాద్ / నేటి శుభోదయ : జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పక్క ప్రణాళికతో జిల్లాలో నడుస్తున్న 25 మక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు 25 మంది జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులను నియమించి పకడ్బందీ వ్యూహంతో రవాణా శాఖ, పోలీస్ శాఖ రెవెన్యూ శాఖలు పూర్తిస్థాయిలో నిమగ్నమై రూపొందించిన ప్రణాళికా ప్రకారం ఈరోజు ఒక్కరోజే అత్యధికంగా 30 వేల బస్తాలు, 3 వేల మెట్రి టన్నుల మక్కజొన్నలను ఇప్పటికే గుర్తించి స్వాధీన పరుచుకున్న మిల్లులు, గోదాములకు తరలించడం జరిగింది. ప్రతి మిల్లు, గోదాముకు ఒక అధికారిని, ప్రతి సెంటర్ వద్ద నిత్యం నిబద్ధత కలిగిన ఉద్యోగిని నియమించి ప్రతి గంటకి సమీక్షలు నిర్వహిస్తూ ప్రస్తుత రవాణా సదుపాయాలతో పాటు ఇతర ట్రాక్టర్స్, డీసీఎం తదితర వాహనాల ద్వారా తక్షణమే తరలించారు, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ప్రత్యేక శ్రద్ధ వహించి చెక్పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ దగ్గర పోలీస్ అధికారి జిల్లా యంత్రాంగం తరఫున ఒక అధికారిని నియమించి వచ్చే వాహనాలను మళ్లించి పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో మక్కజొన్నలను తరలించడం కోసం క్షేత్రస్థాయిలో ప్రతి ఇన్స్పెక్టర్, ఎస్సై స్థాయి అధికారులను నియమించారు. ప్రతినిత్యం వైర్లెస్ సెట్ ద్వారా పరిస్థితిని సమక్షిస్తూ వాహనాల లోడింగ్ అన్ లోడింగ్ విషయంలో ప్రత్యేకంగా హమాలీలను అధికంగా నియమించుకొని ముందుకు సాగారు, గత రెండు రోజుల్లో నుండి క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఎస్పీ పోలీస్, జిల్లా ఉన్నతాధికారులు ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పనిచేసే జిల్లా మక్కల లక్ష్యం పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంది. అదనపు కలెక్టర్ రెవెన్యూ, ప్రతినిత్యం సంబంధిత సెంటర్ అధికారులు మార్క్ఫెడ్, రవాణా శాఖ అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కలెక్టర్ గారి సూచనల ప్రకారం ప్రణాళికలను అమలు చేస్తూ ఉన్నారు.

# మంత్రి తుమ్మలని సత్కరించిన డాక్టర్ జీవీ మురళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని తెలంగాణ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి వి మురళి ఖమ్మం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి సాలువతో సత్కరించారు. తుమ్మల రాజకీయ ప్రజా జీవితంలో ప్రవేశించి 44 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలకి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా డాక్టర్ జి వి మురళి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవలో ముందుకుసాగుతున్న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పలువురు ముఖ్యమంత్రులు ప్రభుత్వాల ఆధ్వర్యంలో మంత్రిగా పనిచేసి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు . ఉమ్మడి ఖమ్మం జిల్లాలోప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రి భవనాలు నిర్మించి విద్యా వైద్య అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కాలువలు నిర్మించి రైతు నేస్తం గా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు . గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ప్రజల దాహార్తిని తీర్చారని పేదలకు ఇండ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించి పేదలకు గూడు కల్పించారని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రోడ్లు రహదారులు ప్రభుత్వ భవనాలు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి బాటలు వేశారని డాక్టర్ జీ. వి మురళి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చరిత్ర పుటలలో తుమ్మలకు ప్రత్యేక పేజీ ఉంటుందని డాక్టర్ జీ. వీ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భారతి రెడ్డి ని అభినందించిన గండ్ర ఉమాదేవి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మిడకంటి భారతిరెడ్డి జన్మ దిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాతృమూర్తి గండ్ర ఉమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. తొలుత కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భారతి రెడ్డి బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# పెంజర్ల గ్రామానికి త్వరగా గ్రంథాలయం మంజూరు చెయ్యండి,

**సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్,**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన**

**సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షులు పెంజర్ల సర్పంచి ఎర్రోళ్ల జగన్,**



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మే 15:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో శాశ్వత గ్రంథాలయం త్వరగా మంజూరు చేయాలని సర్పంచి ఎర్రోళ్ల జగన్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగింటి మధుసూదన్ రెడ్డి తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు గ్రామంలో విద్యాభివృద్ధికి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని ఎర్రోళ్ల జగన్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మధుసూదన్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రంథాలయం ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో చదువుకోడానికి సరైన వాతావరణం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులు పుస్తకాలు పత్రికలు అధ్యయన సామగ్రి కోసం పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు పెంజర్ల వంటి అభివృద్ధి చెందుతున్న గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు అత్యవసరమని గ్రంథాలయం ఏర్పాటు ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు గ్రామంలో విజ్ఞాన వాతావరణం ఏర్పడుతుందని గ్రామ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సృజనాత్మక దిశగా ముందుకు సాగేందుకు ఇది మంచి అవకాశం అన్నారు

# నీట్ పేపర్ లీకేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి,

**బాధ్యులపై ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద కేసులు నమోదు చేయాలి:**

**బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు నీరటి రాజు,**



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మే 15:దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు నీరటి రాజు డిమాండ్ చేశారు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఈ ఘటన దేశ విద్యా వ్యవస్థకు మచ్చ తెచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగలు రాత్రి కష్టపడి చదువుతున్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ఆశలను పేపర్ లీకేజీ మాఫియా నాశనం చేసిందన్నారు డాక్టర్లు కావాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడుతున్న విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న అసలు కారణాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు షాద్నగర్ నియోజకవర్గం నుంచి కూడా అనేక మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని వారి తల్లిదండ్రులు తమ రక్తాన్ని చెమటగా మార్చి పిల్లల చదువుల కోసం ఖర్చు పెడుతున్నారని అన్నారు ఇలాంటి లీకేజీల కారణంగా వారి ఆశలు అడియాశలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారుఈ సందర్భంగా బీఎస్పీ తరఫున పలు డిమాండ్లు ఉంచారు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో పూర్తి స్థాయి విచారణ జరిపి లీకేజీ వెనుక ఉన్న ప్రధాన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు పరీక్షా పత్రాల అమ్మకానికి పాల్పడిన వారిపై ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అలాగే నష్టపోయిన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలని అవసరమైతే పూర్తి పారదర్శకతతో రీ-ఎగ్జామ్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారువిద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే షాద్నగర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.- తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు**

**- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు. యాసంగి సీజన్ 2025-26లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లోనే..

**షాద్ నగర్ లో విట్ డాక్టర్స్ అకాడమీ నిర్వాహకులకు అభినందనలు తెలిపిన**

**బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 15 :షాద్ నగర్ పట్టణంలోని యమ్మీ బేకరీ వెనుకాల విట్ డాక్టర్స్ అకాడమి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ మారం శ్రీనివాస్, ఇతర డైరెక్టర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై యాజమాన్యానికి అభినందనలు తెలపడం జరిగింది. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు తక్కువ ఫీజులో నాణ్యమైన బోధన అందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దే బాధ్యత మీదే అని విష్ణువర్ధన్ రెడ్డి గారు అన్నారు. నియోజక వర్గంలోని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. యాజమాన్యం విష్ణువర్ధన్ రెడ్డిని షాలువాతో సత్కరించి మేమెంటో అందించడం జరిగింది.

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతుంది

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు గద్దె దిగే వరకు తమ పార్టీ పోరాడుతూనే ఉంటుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా తనతో జత కట్టాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారని, వాస్తవానికి కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికే కలిసి పయనిస్తున్నాయన్నారు.ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రులు వనమా వెంకటేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్,తాటి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రధాని మోడీ హైదరాబాద్ బహిరంగ సభలో ప్రజలు భయంతో వణికిపోయేలా మాట్లాడారని,కరోనా సమయంలో తలెత్తిన పరిస్థితులు తిరిగి వస్తాయంటూ పరోక్షంగా హెచ్చరించారన్నారు.పార్లమెంటులో తాను ప్రశ్నించిన సందర్భంగా క్రూడాయిల్, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ నిల్వలు రెండేళ్లకు సరిపడ అందుబాటులో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం బదులిచ్చిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాక ప్రధానమంత్రి ఆ విధంగా వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు.బడేభాయ్-ఛోటా భాయ్ కలిసి పని చేస్తున్నారని, దేశంలో,రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదని,ఈ రెండు పార్టీలు కూడా బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులు పెడుతున్నాయని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని,ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తాగేందుకు నీళ్లు,నిల్వనీడ లేక అన్నదాతలు అగచాట్లు పడుతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.చాతగాని ఈ మొద్దు దద్దమ్మ ప్రభుత్వం పోయి తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్ని వర్గాల ప్రజలు బలమైన నిర్ణయానికి వచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇక్కడ నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిథ్యం వహిస్తున్నప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని,వచ్చే ఎన్నికల్లో 1 కాదు, దాని పక్కన 0 చేర్చి 10కి 10 ఎమ్మెల్యే సీట్లను బీఆర్ఎస్ గెల్చుకోవడం ఖాయమన్నారు.మనమందరం మరింత సమన్వయంతో కలిసి కట్టుగా ముందుకు సాగుతూ సభ్యత్వ నమోదును విజయవంతం చేసుకుందామని,ఓట్ల సవరణ జాబితా సందర్భంగా తగు జాగ్రత్తగా వ్యవహరిద్దామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు దిండిగల రాజేందర్,మానే రామకృష్ణ,వనమా రాఘవ,కాపు సీతామహాలక్ష్మీ, దామోదర్, రాంప్రసాద్,బాదావత్ శాంతి నాయక్,సింధూతపస్వి తదితరులు పాల్గొన్నారు.

# వే2న్యూస్ కాన్‌క్లేవ్ 2026లో పాల్గొన్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డా. జి. వీరేంద్ర చౌదరి



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన వే2న్యూస్ కాన్‌క్లేవ్ 2026 కార్యక్రమంలో త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డా. జి. వీరేంద్ర చౌదరి, ప్రముఖ ప్రజా ప్రతినిధులు సమాజ నాయకులతో సత్సంబంధాలను నెలకొల్పారు. “తెలంగాణ: ఎ డికేడ్ ఫ్రమ్ నౌ” అనే ప్రధాన అంశంతో జరిగిన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (పారుదల, కమాండ్ ఏరియా అభివృద్ధి, ఆహార అండ్ పౌర సరఫరాల శాఖ మంత్రి), కె. కవిత (తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు), రాజు వనపాల (వే2న్యూస్ వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ)లను కలుసుకుని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సమాజాభివృద్ధి, విద్యా ప్రగతి, యువత సాధికారత, తెలంగాణ భవిష్యత్ దిశపై సార్థక చర్చలు జరిగాయి. డా. జి. వీరేంద్ర చౌదరి ఈ సమావేశం దూరదృష్టి గల నాయకత్వం, సామాజిక బాధ్యత, ప్రజా సంక్షేమం పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలిచింది.త్రివేణి టాలెంట్ స్కూల్స్ తరఫున ఈ విశిష్ట సమావేశం సంస్థకు గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, భవిష్యత్‌లో విద్యా, సామాజిక రంగాల్లో మరింత సేవలందించేందుకు ప్రేరణనిచ్చే ఘట్టంగా నిలిచింది.

# పైలాన్ పనులకు బ్రేక్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ సమీపంలోని పీవీ నరసింహారావు కూడలిలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 సంవత్సరాల మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా పైలాన్ పనులను నిర్వహిస్తున్నారు. ఆ పనులను శుక్రవారం నుంచి నిలిపి వేసినట్లు సమాచారం. పీవీ నరసింహారావు కుమార్తె కలెక్టర్ కు ఈ విషయమై ఫిర్యాదు చేయగా తక్షణమే పనులు నిలిపివేసినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఖమ్మం నియోజకవర్గ నేతలకు విగ్రహాల రాజకీయం అచ్చి రావటం లేదు మరి.

## ప్రశాంతంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష



ఖమ్మం, నేటి శుభోదయ ::: సాంఘిక సంక్షేమ గురుకులాలలో ప్రథమ ఇంటర్లో ప్రవేశం కోసం ఎంట్రన్స్ పరీక్షను శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల జోనల్ అధికారి అలివేలు తెలియజేశారు. ఈ పరీక్ష ఉదయం పదిగంటల నుంచి ఒంటి గంట వరకు జరిగింది. భద్రాద్రి జోన్ లో మొత్తం 20 పరీక్షా కేంద్రాలలో ఖమ్మం జిల్లాలో ఆరు సెంటర్లు నందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు, మహబూబాబాద్ జిల్లాలో మూడు, హనుమకొండ జిల్లాలో ఐదు, వరంగల్ జిల్లాలో 3 పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఇంటర్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించినట్లు జోనల్ ఆఫీసర్ అలివేలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో 2519 మంది విద్యార్థులకు గాను 2232 మంది విద్యార్థులు హాజరుకాగా 287 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. 88.61 హాజరు శాతం నమోదయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1217 మంది విద్యార్థుల గాను 1014 మంది విద్యార్థులు హాజరై 203 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. 83.32 హాజరు శాతం నమోదయింది. ఇదే జోన్లో మహబూబాబాద్ జిల్లాలో 85.09 హాజరు శాతం, హనుమకొండ జిల్లాలో 88.12 హాజరు శాతం , వరంగల్ జిల్లాలో 84.62 హాజరు శాతం నమోదయింది. మొత్తం ఈ జోన్ లో 7765 మంది విద్యార్థులకు గాను 6723 మంది విద్యార్థులు హాజరై 1042 మంది విద్యార్థులు గైర్హాజరై 86.58 హాజరు శాతం నమోదయింది. ఈ జోన్ మొత్తంలో జరిగిన ప్రథమ ఇంటర్ ఎంట్రన్స్ పరీక్షను జోనల్ ఆఫీసర్ అలివేలు పర్యవేక్షించారు.



## తెలంగాణ లో రాబోయే కాలంలో ఇంకా పెరిగే చపని సంక్షోభం

(నిజామాబాద్ రూరల్ సిరికొండ



నేటి శుభోదయ ప్రతి నిధి ):సామజిక కార్యకర్త గురుకుల పాఠశాలల నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నక్క రాజేందర్ బీహార్ వాళ్లు:-ఇటుక బట్టి నుండి , వరినాట్లు, పత్తి ఏరే దాకా ఉ ఈవెంట్స్ లో స్టేజి దగ్గర నుండి బారికేడ్స్ వేసేవరకూ మొత్తం వర్క్ అన్ని రకాల చకూలి పనులు చేస్తున్నారు. ఒరిస్సా వాళ్లు:-ఎక్కడ ఝుర్టశీశీ సెంటర్ లు,రెస్టారెంట్ లు కనిపించినా అక్కడా అన్ని రకాల చవంటకాల తయారీదారులు గా చేస్తున్నారు. రాజస్థాన్ వాళ్లు:-టీ స్టాల్,జిలేబి,ఎషవ్వం మరియు హోటల్, కిరాణం షాప్ లు గుజరాత్ వాళు ్ర:- సానిటరీ షాప్ల నిర్వహణ చేస్తున్నారు.ఉత్తరప్రదేశ్ వాళ్లు:-టైల్స్ వేసే పని నుండి పెయింటింగ్, అన్ని రకాల ఇంటి లోపలి ఇంటీరియర్ అలంకరణలుచేస్తున్నారు .కేరళ వాళ్లు:-ఇంగ్లీష్ బోధించు టీచర్లు,ప్రతీ ఆసుపత్రిలో నర్స్, డాక్టర్స్ గా పని చేస్తున్నారు.చఆంధ్రా వాళ్లు:-భవన నిర్మాణ కూలీలు గా పని చేస్తున్నారు.ముఖ్యంగా శ్రీకాకుళం.రాజమండ్రి,కాకినాడ,విజయవాడ,విజయనగరం నుండి వచ్చినవాళ్ళు కొబ్బరి బొండాల వ్యాపారం టీ కోట్లు,టిఫిన్స్,భోజనశాలలుఇలా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడి తెలంగాణాకి వచ్చి ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు, కానీ తెలంగాణ వాళ్లు మాత్రం పేదలు ఇవ్వే చూస్తున్నారు.50% మందితమ తండ్రులు తాతల భూములు అమ్మేసి నిత్యం మద్యానికి బానిసలై రోగాల భారిన పడుతున్నారు.ప్రతీ నగరంతో పాటుగా ఊళ్ళల్లో కూడా చరియల్ ఎస్టేట్ వ్యాపారుల అవతారాలు ఎత్తి,సిట్టింగ్ ల పేరిట, రెస్టారెంట్ లు ,బార్ లకు పరిమితమై పోతున్నారు..ఆస్తులు తగలేసుకుంటున్నారు.ఇక 60% మందిమందు మాంసం ఎవడు పంచుతాడుఎవడు ఎక్కువ చడబ్బులు ఇస్తాడు అంటూ చపూటకో జెండా చేతిలో పట్టుకుని తెలిసిన చపని ని, చేతిలో ఉన్న చవృత్తినీ వదిలేసి సమయాన్ని వృధా చేస్తూ కేవలం చఉచితాలకు, చవ్యసనాలకు బానిసలై తమ జీవితాలను చసర్వనాశనం చేసుకుంటున్నారు.రాబోయే కాలంలో తెలంగాణ (ఆదాయం లో) సంపదలో గణనీయ భాగం ఇతర రాష్ట్ర ప్రజలు తీసుకు పోతే మన వాళ్ళు దివాలా స్థితికి వస్తారు. వారు పని చేసే అలవాటు ఔశీతీఎ జబశ్రీబతీవ కూడా మర్చి పోతారు. ఆ తరువాతు పని చేస్తామన్నా ఎవరూ పని ఇవ్వని పరిస్థితి వస్తుంది. ఇది రాబోయే కాలంలో తెలంగాణ లో పని చేసే వారిని (శ్రీఖఎశీబతీ ని) సంక్షోభ స్థితికి నెట్టి వేస్తుంది.చీశీవ:వీటితోనే లోలోపల పిసుక్కుని చస్తుంటే చాపకింద నీరులాగా...మేమేం తక్కువ తిన్నామా అంటూ మరోవర్గం కూడా దూసుకుపోతోందిమాంసం అమ్మే వ్యాపారులు కూడా..ఇప్పుడు ఎక్కడ చూసినా పూలు, పండ్లు,కూరగాయలు,పాలు పెరుగు అమ్మడాలు వెల్డింగ్,కార్పెంటర్ పనులు కూడా మొత్తం ఒకే వర్గం చెతుల్లో ఉన్నవి..మార్వాడిలే ఇక్కడ లేకపోతే వారి పనికూడ మోత్తం కూడ ఆ వర్గం చేతుల్లోకే వెళ్ళేదేమో...ఇక సంతానలేమిఇద్దరిని కాదు కదా ఒక్కరిని కూడా కనడమే అదిపెద్ద పోరపాటు ఏమిలేకున్న ఎతులెక్కువ మన తెలంగాణ వారికిఆర్థిక, సమాజిక వేత్తలు ఈ విషయం లో మరింత వివరణ ఇవ్వగలరు.

## గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి వ్యాక్సిన్ తో రక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోటగల్లిలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగాల్లో శిక్షణ పొందుతున్న మహిళలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించే హెచ్పీవీ వ్యాక్సినేషన్ పై జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా డి హెచ్ ఈ మాట్లాడుతూ హెచ్ పి వి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వస్తుందని అన్నారు.ఈ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా బాలికల్లో హెచ్ పి వి టీకాలను ఇవ్వడం జరుగుచున్నదన్నారు.ప్రపంచవ్యాప్తంగా సుమారు 160 దేశాల్లో ఈ వ్యాక్సిన్ ను తీసుకోవడం జరుగుతున్నదని,ఇప్పటివరకు 500 మిలియన్ లు అనగా 50 కోట్ల మంది బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.భారతదేశంలో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ తరువాత రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అన్నారు.హెచ్ పి వి వ్యాక్సిన్ కొత్త వ్యాక్సిన్ కాదని ప్రపంచవ్యాప్తంగా 2006 వ సంవత్సరం నుండి ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతున్నది అన్నారు.ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ వల్ల గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా 93 నుండి 100% వరకు సురక్షితం గా ఉంటుందన్నారు.అదే విధంగా బాలికల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు.ఈ హెచ్పీవీ టీకాల పట్ల ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయని ముఖ్యంగా ఈ టీకా ద్వారా బాలికల్లో సంతానోత్పత్తి కలగదని,నెలసరి ఋతుచక్రంపై ప్రభావం చూపుతుందని అపోహాలు ఉన్నాయన్నారు.కానీ ఈ హెచ్పీవీ వ్యాక్సిన్ ఎటువంటి సంతానోత్పత్తి పై,బాలికల్లో నెలసరి చక్రంపై ప్రభావాన్ని చూపదని తెలియజేశారు.అన్ని టీకాల మాదిరి ఈ టీకా తీసుకున్న తర్వాత కొద్దిపాటి దురద నొప్పి లాంటివి మామూలే అన్నారు.హెచ్ పి వి టీకాను బాలికలకు 14 సంవత్సరాల పుట్టినరోజును జరుపుకొని 15 సంవత్సరాల పుట్టినరోజును జరుపుకున్నటువంటి బాలికలకు మాత్రమే ఇవ్వడం జరుగుచున్నదని,ముఖ్యంగా బాలికలు లైంగిక సంబంధంలో పాల్గొనని 14 సంవత్సరాల వయసులో ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.దేశంలో గార్డాసిల్ 4 అనే టీకాను ఒకే మోతాదులో పూర్తి రక్షణగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ కల్పిస్తుందన్నారు.ఈ టీకాను.5ఎశ్రీ డోసుతో ఎడమ చేతి డెల్టాయిడ్ కండరానికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు.జిల్లాలో ప్రతి ఒక్క అర్హులైన బాలికకు హెచ్పివి టీకాను ఇప్పించడానికి తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎంఈఓ సాయరెడ్డి,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్,ఇన్స్ట్రక్టర్స్ సాయిలు,లక్ష్మణ్,ప్రభాకర్, రాధా, హనుమాన్లు, అశోక్, రవీందర్ వివిధ జిల్లాల, మండలాల నుండి శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.



# జిల్లాలో ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్లు భేష్

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**
**కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లాలో వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో పౌర సరఫరాలు,రెవెన్యూ,రవాణా,సహకార తదితర శాఖలన్నీ ధాన్యం,మొక్కజొన్న సేకరణ విషయంలో సమర్థవంతంగా పని చేస్తున్నాయని అన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.అంతకుముందు వేల్పూర్,చెంగల్,ఆలూరు,మిర్జాపల్లి తదితర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ....జిల్లాలో ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు.ఒక్క బాల్కొండ నియోజకవర్గం మినహా,జిల్లాలోని మిగతా అన్ని చోట్ల ధాన్యం కొనుగోళ్లు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు.బాల్కొండ సెగ్మెంట్ లో వరి కోతలు కొంత ఆలస్యంగా పూర్తి కావడం వల్ల కేంద్రాలకు ధాన్యం దిగుబడులు వారం రోజుల క్రితం నుండి రావడం ప్రారంభం అయ్యిందని,మరో మూడు రోజులలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిపేలా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకుందని వివరించారు.అకాల వర్షాలు కురిస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున పెద్ద ఎత్తున హమాలీలు,వాహనాలను సమకూరుస్తూ,ప్రతి రోజూ సగటున జిల్లాలో 15వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యం సేకరిస్తూ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతోందని అన్నారు.లోడింగ్,అన్ లోడింగ్ కు ఇబ్బందులు తలెత్తకుండా దూర ప్రాంతాల నుండి సైతం హమాలీలను రప్పించామని,ప్రతి రోజు 400 నుండి 500 లారీలు,ఇతర వాహనాలలో ధాన్యం రవాణా జరుగుతోందని వెల్లడించారు.ప్రభుత్వ గోడౌన్లలో స్థలాభావం ఏర్పడిన నేపథ్యంలో ప్రైవేట్ గిడ్డంగులను అద్దెకు తీసుకుని రైతుల నుంచి సేకరించిన వ్యవసాయ ఉత్పత్తుల భద్రపరుస్తున్నామని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదనే ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లాలో వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్లను సాఫీగా కొనసాగేలా అధికార యంత్రాంగం శాయశక్తులా కృషి చేస్తోందని అన్నారు.మొక్కజొన్న సేకరణ సైతం తుది దశకు చేరిందని,మరో 10 వేల టన్నుల మొక్కజొన్న మాత్రమే కొనుగోలు పూర్తి చేయాల్సి ఉందన్నారు.కాగా,పలు ప్రాంతాల్లో కొందరు రైతులు కొత్త కొత్త రకాల వరి వంగడాలను పంట సాగు కోసం వినియోగిస్తున్నారని,అలా కాకుండా మేలు రకం వరి విత్తనాలను వినియోగిస్తూ,నాణ్యమైన పంటను సాగు చేస్తే ధాన్యం దిగుమతి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా రైతులకు సూచించారు.పంట ఉత్పత్తుల కొనుగోలు విషయంలో విమర్శలు చేస్తున్న వారు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది అనేది గమనించి వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.సమీక్షా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,డీఆర్డీఓ సాయన్న,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,డీసీఓ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,ఎంవీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాంమ్మూర్తి మృతికి ఆదివాసీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి

**- విశ్రాంతి జిసిసి ఉద్యోగి వడదెబ్బతో మృతి**
**- తెలంగాణ ఆదివాసి ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారిగా సేవలు మరువలేనివి**
**- రాంమ్మూర్తి మృతి కుటుంబాన్నే కాదు ఆదివాసీల్లోను కన్నీళ్లు మిగిల్చింది**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఎండల తీవ్రతకు ఆదివాసీ నాయకుడు ఉన్నపలంగా కుప్పకూలి, మృత్యువాత పడ్డ సంఘటన దమ్మపేటలోని అర్బన్ కాలనీలో చోటుచేసుకుంది, ఎంతో చలాకీతనంతో ఉత్సాహంగా అన్ని విభాగాలను ముందుండి నడిపించే, సలహాలు సూచనలు ఇవ్వగలిగే నాయకత్వం ఉన్న ఏకైక వ్యక్తి సోయం రామ్మూర్తి. ప్రభుత్వ కార్య కలాపానులలో గిరిజన సహకార సంఘం నందు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చోట విధినిర్వాహంలో ప్రభుత్వానికి సేవలు అందించిన సందర్భాలు కూడా అనేకంగానే ఉన్నాయి. కాలక్రమేనా ప్రభుత్వం తన సేవలను గుర్తించి ఉన్నతాధికారులు విశ్రాంతిని ఇచ్చారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మరింత విపరీతంగా ఎండలు ముదరటంతో జిల్లా వ్యాప్తంగా అనేక మరణాలే సంభవించాయి అర్బన్ కాలనీలో స్వగృహంలో కార్యకలాపాల తర్వాత ప్రతిరోజు లాగానే విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఉన్నఫలంగా కుప్పకూలిపోవడంతో మొదటిగా కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కొద్దిమేరకు ధైర్యం తెచ్చుకుని స్థానిక వైద్యుల సలహాతో ఖమ్మం తరలించే ప్రయత్నం చేశారు, రహదారిలోని మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు బంధువులు, మిత్రులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరయ్యారు.

### పెద్దమనసుతో కళ్ళను దానం చేసిన కుటుంబ సభ్యులు

తన కళ్ళు మట్టిలో కలిసిపోవద్దని మరొకరికి చూపును అందించాలన్న లక్ష్యం తోటి పెద్ద మనసునే చవిచాటారు, మార్గమధ్యంలో మరణించిన మృతు దేహాన్ని ప్రభుత్వ విధి నిర్వహణ కార్యాచరణ పూర్తి చేసుకొని నిబంధన ప్రకారం ఓ ప్రముఖ ఐ డొనేట్ సంస్థకు కళ్లను దానం చేసి మనసున్న మహారాజులుగా కుటుంబ సభ్యులు నిలిచారు.

### రాంమ్మూర్తి ఆదర్శం కావాలి ఆదివాసీ నాయకులు

ప్రతి కార్యచరణ పాలకవర్గంలో పాల్గొనడంలో ప్రథమంగా ఉండి ఉత్సాహంగా నడిపించే వ్యక్తులలో ప్రధాన వ్యక్తి అని ఆదివాసీ నాయకులు కొనియాడుతున్నారు, రామ్మూర్తి అకాల మరణం మరువలేనిదని గుర్తింపు ప్రతిభను తెచ్చిన రామ్మూర్తి చేసిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని ఆదివాసి నాయకులు కోరారు.



## ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కరవు

**శానిటేషన్ గాలికి వదిలేసారు**

**- లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన "స్వీపింగ్" మిషన్ గత కొన్ని నెలలుగా నడిరోడ్డు మీద వదిలేశారు- డివిజన్ లలో పడకేసిన పారిశుధ్యం**
**అమాత్యులు దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలి- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ( ఐయుఎంఎల్) పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాజీ బాబా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కొరవడిందని, శానిటేషన్ వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసారని, పట్టించుకునే నాధుడే లేరని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా ఆరోపించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్ని డివిజన్ లలో పారిశుద్ధ్యం పడక వేసిందని, కార్పొరేషన్ లో ఉన్న వాహనాలు కూడా మరమ్మత్తుల్లో ఉన్నాయని, దీని ద్వారా ఖమ్మం పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం వల్లఎక్కడికక్కడ పారిశుద్ధ లోపం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రమలు తగ్గించేందుకు పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉంచే దిశగా లక్షలాది రూపాయలు పోసి కార్పొరేషన్ అధికారులు ఆధునిక నైపుణ్యం కలిగిన స్వీపింగ్ వాహనాలను కొనుగోలు చేసినప్పటికీ, నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ వదిలేయడంతో అవి రోడ్లమీద అలాగే దర్శనమిస్తున్నాయి. కనీసం వాటిని మరమత్తులు చేయించి, నడిపించాల్సిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల బైపాస్ రోడ్ లో స్వీపింగ్ వాహనము అలాగే ఉంది. కావున మంత్రి తుమ్మల, కమిషనర్ ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఒక ప్రత్యేక సమావేశాన్ని అధికారులతో ఏర్పాటు చేసి వెంటనే డివిజన్ లలో పారిశుద్ధ్య లోపాలను సరి చేసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.

## రూ 64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు

**- ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు**

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: శుక్రవారం వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా



మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళ్తుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు.వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. - అరెస్టు చేసిన నిందితులు మనుయాల్ బోత్రా (22 సం॥లు), రాబా కాలనీ, దొరగూడ పంచాయతీ, చిత్రకొండ బ్లాక్, మల్కాంగిరి జిల్లా, ఒడిశా. చిటికల సన్యాసినాయుడు (25 సం॥లు), నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్.లక్ష్మణ్ కిలో (24 సం॥లు), కమర్గూడ, బోడపాద్దూర్, చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధి, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.- పోలీసుల హెచ్చరిక సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు."డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గుమ్మునూర్ రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు ప్రేరణ కార్యక్రమం



మంథని, మే-15,నేటి శుభోదయ: మండలంలోని గుమ్మునూర్ రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు ప్రేరణ కలిగించే కార్యక్రమం అంగన్వాడి టీచర్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుతోట సురేష్ పాల్గొని చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవరుచుకొని విద్యలో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు ఆటపాటలు, సృజనాత్మక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవల ప్రాధాన్యతను వివరించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలు పాటలు, ఆటల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 20న మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వండి

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి**
**తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్**



హైదరాబాద్, మే 15: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చేపట్టిన దేశ వ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్ తెలిపారు. మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని, పార్లమెంట్ లో తమ సమస్యను ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కెమిస్ట్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ మేనేజింగ్ డైరెక్టర్ శోభనారెడ్డి తో మాట్లాడి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నగరం లోని మెడికల్ షాపులను మూసివేసి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇ-ఫార్మసీ, ధరల సమస్యను పరిష్కరించి, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్, సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహార్ పర్యటన

**- ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**



ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మెగా 22(ఎ) భూముల పరిష్కార వేదిక కార్యక్రమాల నిమిత్తం శుక్రవారం ఏలూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు, ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కి ఏలూరు జిల్లా కలెక్టర్ ఆఫీసులోని గోదావరి సమావేశపు మందిరం వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర వడ్డీల కార్పోరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల



వెంకటలక్ష్మి, జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న), జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు, పలువురు ఉన్నతాధికారులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు ఉన్నారు.

## రాజకీయ నాయకుల పిల్లలు చదివే స్కూళ్లలో ఫీజులు ఇంకెంత ఉంటాయో ఊహించగలరా

హైదరాబాద్, అమరావతి, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇండియాలో ఈ స్కూల్స్ ఫీజులు చూస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిందే. హైయెస్ట్ ఎక్కడంటే ఇప్పటి పరిస్థితుల్లో మధ్యతరగతి కుటుంబాలకు పిల్లలను సాధారణ ప్రైవేట్ స్కూల్లో చేర్పించడం కూడా సులభం కాదు. ఫీజులు లక్షల స్థాయికి చేరుకున్నాయి. మరి కోటీశ్వరులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల పిల్లలు చదివే స్కూళ్లలో ఫీజులు ఇంకెంత ఉంటాయో ఊహించగలరా? ఏడాదికి ఒక పెద్ద ఉద్యోగి సగటు జీతం అంత ఫీజు ఇక్కడ ఉంటుంది. దేశంలోనే అత్యంత ఖరీదైన పాఠశాలలు ఏవి? అక్కడ ఫీజులు ఎంత ఉంటాయో తెలిస్తే మీరు నిజంగానే షాక్ అవుతారు. మరి ఆ వివరాలు చూద్దాం, లక్షల్లో ఫీజులు, చూపరులను ఆశ్చర్యపరిచే సౌకర్యాలు.మన దేశంలో కొన్ని స్కూళ్లలో వార్షిక ఫీజులు రూ. 10 లక్షల నుంచి ప్రారంభమై రూ. 22 లక్షల వరకూ వెళు న్నాయి. ముంబైలోని అంబాని ఇంటర్నేషనల్ స్కూల్ లో చదవాలంటే సంవత్సరానికి దాదాపు రూ. 12 లక్షల నుంచి మొదలై, రూ. 15 లక్షలకు మించి కూడా ఫీజులు వసూలవు తున్నాయి.ఇక అలాగే డెహ్రాడూన్‌లోని ప్రసిద్ధ 'డూన్ స్కూల్' లో కూడా దాదాపు రూ. 15 లక్షల వరకు ఉంటుంది. ఒక సామాన్యుడి జీవితకాల పొదుపు ఇక్కడ కేవలం ఒక ఏడాది ఫీజుతో సమానం అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.అత్యంత ఖరీదైన పాఠశాలలు ఇవే మరి.

## "ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి -గోదావరి డెల్టా రూపశిల్పికి ఘన నివాళి"



పెంటపాడు మే 15 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: కోస్తాంధ్రను అన్నపూర్ణగా మార్చిన మహనీయుడు, గోదావరి డెల్టా రూపశిల్పి, రైతుల పాలిట దైవంగా నిలిచిన సర్ ఆర్థర్ కాటన్ 223 వ జయంతిని నేడు ఘనంగా రైతు కార్యచరణ సమితి మరియు సర్ ఆర్థర్ కాటన్ రైతు క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పెంటపాడు ఆంధ్రా బ్యాంకు వద్ద ఎదురుగా ఉన్న ఊర చెరువు దగ్గర సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పూర్వపు రైతు కార్యాచరణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి వీర రాఘవరెడ్డి కుమారుడు నల్లమిల్లి విజయానంద రెడ్డి (అంజి), పెంటపాడు గ్రామ మాజీ ఉప సర్పంచులు నల్లమిల్లి చిన్న గోపిరెడ్డి, కొవ్వూరు ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ1803 మే 15న ఇంగ్లండ్‌లో జన్మించిన కాటన్ దొర 1821లో భారత్‌కు వచ్చారన్నారు. 1840 సంవత్సరంలో గోదావరి డెల్టా ప్రాంతం కరువు, వరదలతో అల్లాడుతుంటే లక్షల మంది ఆకలి చావులు చూసి చలించి పోయారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి, తన ఉద్యోగాన్ని సైతం పణంగా పెట్టి 1847-1852 మధ్య ధవళేశ్వరం ఆనకట్టను నిర్మించాలని తెలిపారు.కాటన్ దొర సేవలుధవళేశ్వరం ఆనకట్ట కేవలం రూ.15.3 లక్షలతో 3.5 కి.మీ పొడవైన ఆనకట్ట కట్టి 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారని,150 ఏళ్లైనా నేటికీ చెక్కుచెదరకుండా రైతన్నకు అండగా నిలుస్తుందన్నారు.కృష్ణా ఆనకట్ట1852-1855 మధ్య విజయవాడ వద్ద ఆనకట్ట నిర్మించి 13 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేశారని తెలిపారు.కాటన్ కెనాల్స్ 4800 కి.మీ పొడవైన కాలువలు తవ్వించి సాగుతో పాటు నౌకాయానానికి మార్గం వేశారన్నారు.ప్రజల కడుపు నింపడం కంటే గొప్ప ఇంజనీరింగ్ లేదు అని నమ్మిన దొర తెలుగు నేర్చుకుని రైతులతో మమేకమయ్యారని అవినీతి లేకుండా, కూలీలకు సకాలంలో కూలి ఇస్తూ నిర్మాణాలు పూర్తి చేశారని తెలిపారు.ఈ రోజు తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు పాడిపంటలతో కళకళలాడుతున్నాయంటే అది కాటన్ దొర చలువే అని తెలిపారు. అందుకే ప్రజలు ఆయన్ని దేవుడుగా అని కొలుస్తారని వారు తెలిపారు.నా సమాధిపై 'ఇతడు గోదావరి డెల్టా రైతుల కన్నీళ్లు తుడిచాడు' అని రాస్తే చాలు అన్న కాటన్ దొర త్యాగం మరువలేనిది అన్నారు. 1899 జూలై 24న ఆయన మరణించినా, తెలుగు నేల గుండెల్లో చిరంజీవిగా నే నిలిచారని వారు అన్నారు.కాటన్ దొర జయంతి సందర్భంగా యువత ఆయన స్ఫూర్తితో నిస్వార్థ సేవకు అంకితం కావాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు, కర్రీ వరహారెడ్డి కర్రీ శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి ప్రభాకర్ రెడ్డి, మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, కొవ్వూరు విజయభాస్కరరెడ్డి,చిర్ల సుధాకర్ రెడ్డి, చిర్ల వెంకటరెడ్డి సత్తి చంద్రారెడ్డి, కొవ్వూరి తాతారెడ్డి వెలగల మంగారెడ్డి, వెలగల శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి అప్పిరెడ్డి, సత్తి ముత్యం వర ప్రసాద్ రెడ్డి, కర్రీ కనిక రెడ్డి కర్రి పద్మ గణేష్ రెడ్డి, కర్రీ నాగ వెంకట భూపాల్ రెడ్డి, కొణతాల నాగరాజు, శంకర్ రెడ్డి మద్దుకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరులో నోటిఫికేషన్




అమరావతి, నేటి శుభోదయ ::: ఏపీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరులో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. డిసెంబరులోగా ఎన్నికలు పూర్తిచేసి, కొత్త ఏడాది నాటికి నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది. జూలైలో బీసీ రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఇప్పటికే 13,291 పంచాయతీల్లో ఓటర్ల జాబితాలు సిద్ధమవ్వగా, పురపాలికల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 1.36 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

## కరవు రైతుల పాలిట కల్పతరువులు ఈ ట్రాన్స్మిషన్ టవర్లు

### అనంతలో సూర్యుడి సౌరభం, పవన ప్రతాపం



అనంతపురం, నేటి శుభోదయ ::: ఆధునిక కాలంలో రోజురోజుకు విద్యుత్ వినియోగం అధికమవుతుంది. ప్రతిదీ విద్యుత్ శక్తితోనే నడుస్తోంది. కాలుష్య నివారణలో భాగంగా పెట్రోల్, డీజిల్ కనుమరుగు కానుంది. దీంతో వాహన రంగం పూర్తిగా విద్యుత్ శక్తి మీదనే ఆధార పడుతుంది. ఎలక్ట్రికల్ వాహనాలు బస్సులు, కార్లు ఆఖరుకు ఎలక్ట్రికల్ రైళ్లకు సైతం విద్యుత్తు ఇంధనంగా మారింది. దీనికి తోడు పరిశ్రమలు, ఆసుపత్రులు, ప్రభుత్వ,ప్రైవేటు రంగ కార్యాలయాలతో పాటు మనిషి మనుగడకు విద్యుత్ అత్యవసరమైంది. భవిష్యత్తులో వినియోగం మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ముందు చూపుతో సరికొత్త ప్రణాళికను రూపొందించింది.ప్రపంచ దేశాల్లో భారత్ ఓ వెలుగు వెలగాలి.. అందుకు ప్రస్తుతం జల, థర్మల్ తో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ సరిపోదు. సూర్యుడి సౌర శక్తిని ఒడిసి పట్టుకోవాలి. పవన ప్రతాపంతో విద్యుత్ శక్తిని తయారు చేయాలి. ఉత్పత్తి చేసిన సౌర, పవన విద్యుత్తును సబ్ స్టేషన్ లలో నిల్వ ఉంచాలి. అక్కడి నుంచి దేశం నలుమూలలకు విద్యుత్తును సరఫరా చేయాలి. అందుకు ట్రాన్స్మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కేంద్రం సంకల్పించింది.

### అపోహలు వీడి ట్రాన్స్మిషన్ల ఏర్పాటుకు భూములివ్వండి

ట్రాన్స్మిషన్ ఏర్పాటుకు రైతులు, భూ యజమానులు తమ భూమిలో కొంత భాగం లీజుకు, లేదా అద్దెకు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ట్రాన్స్మిషన్ ఏర్పాటు చేస్తే తమ భూమిలో పంటలు పండవన్న అపోహ రైతుల్లో నెలకొంది. వాస్తవానికి ఇది అపోహ మాత్రమే.ట్రాన్స్మిషన్ తో భూమికి, పంటలకు ఎటువంటి నష్టం కలుగదు. ట్రాన్స్మిషన్ కు కేటాయించిన స్థలంలో కాకుండా మిగిలిన భూమిలో ఎటువంటి పంటలైన పండించు కోవచ్చు. ట్రాన్స్మిషన్ కు యిచ్చిన స్థలానికి అద్దె కూడా వస్తుంది.ఇది రైతుకు అదనపు ఆదాయంగా ఉంటుంది. కనుక రైతులు అపోహలు వీడి పంటలు పండించుకోవడమే కాక ట్రాన్స్మిషన్ కు యిచ్చిన స్థలానికి లీజు మొత్తం, లేదా అద్దె రూపంలో అదనపు ఆదాయం పొందవచ్చు. ఇది ఇలా ఉండగా వన్ పవర్ గ్రిడ్ అన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ పచ్చ జెండా ఊపింది. గ్రీన్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుకు పెద్దపీఠ వేసింది. దీంతో నిత్యం కరువుతో విలవిలలాడుతున్న రాయలసీమ జిల్లాల్లో కొత్త, కొత్త ప్రాజెక్టులు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే కర్నూలు జిల్లాలో ఆలూరు, పత్తికొండ, అనంతపురం జిల్లాలో ఉరవకొండ, రాయదుర్గం, కడప జిల్లాలో పులివెందుల, కమలాపురం లతో పాటు కర్ణాటక రాష్ట్రం విజయనగర, దావణ గేరి, చిత్రదుర్గ జిల్లాల్లో సైతం పెద్ద పెద్ద ప్రాజెక్టు లు వస్తున్నాయి.జాతీయ రహదారుల తరహాలో ట్రాన్స్మిషన్ కారిడార్ ను ప్రభుత్వం రూపొందించింది. వాటిని శరవేగంగా పూర్తి చేయించేందుకు ప్రణాళికలు తయారు చేసి యుద్ధప్రాతిపదికన సోలార్, విండ్ పవర్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ ను ట్రాన్స్మిషన్ల ద్వారా సబ్ స్టేషన్లకు సరఫరా చేసే దిశగా అడుగులు వేస్తోంది.కరవు ప్రాంతాలైన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కర్నూల్ జిల్లాలోని పత్తికొండ, ఆలూరు, కడప జిల్లాలోని పులివెందుల, కమలాపురం,కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ, విజయనగర, దావణగెరె జిల్లాలతో పాటు పలు ప్రాంతాలలో త్వరగా ప్రాజెక్టులను పూర్తీ చేసేందుకు సిద్ధమైంది.ఈ ప్రాజెక్టులు కరవు రైతులకు ఉపాధి పనులు కల్పిస్తున్నాయి.దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ, అవకాశాలు కల్పిస్తున్నాయి.సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టు లతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.ఈ విద్యుత్ పలు రకాల పరిశ్రమలకు, వ్యవసాయానికి, వాణిజ్య రంగానికి ఉపయోగపడుతోంది. ముఖ్యంగా విద్యుత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తికి డిమాండ్ పెరుగుతుండడంతో దానికి అధిక ప్రోత్సాహం లభిస్తోంది.ఇప్పటికే 50 శాతం వరకూ విద్యుత్ ను సోలార్, విండ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి జరుగుతోంది.ఇలాంటి ప్రాజెక్టులు, ట్రాన్స్మిషన్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.దీనితో రాయలసీమతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా అనేక ప్రాంతాలలో ప్రాజెక్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యిచ్చింది. ఈ ప్రాజెక్టులు విస్తృతంగా ఏర్పాటైతే సోలార్, విండ్ శొభగులు మన ప్రాంతాల రూపురేఖలు మార్చనున్నాయి.

## కొల్లేరుపై నివేదిక త్వరగా ఇవ్వండి

**- సిఈసి ఛైర్మన్ గోయల్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ - సిఈసి ఛైర్మన్ గోయల్ తో ఏలూరు ఎంపీ భేటీ- కొల్లేరు పై సుప్రీం కోర్టుకు ఇవ్వాల్సిన నివేదిక ఎప్పటికీ పూర్తి చేస్తారో చెప్పాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి ప్రయత్నించాలని విజ్ఞప్తి- త్వరలోనే నివేదిక తయారు చేసి సుప్రీంకోర్టుకు పంపుతామని హామీ ఇచ్చిన సిఈసి ఛైర్మన్**

**- త్వరలోనే కొల్లేరు రైతాంగానికి శుభవార్తలు**



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::కొల్లేరు ఆక్వా రైతుల కష్టాలకు ముగింపు పలికే రోజు త్వరలోనే వస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గురువారం రాత్రి ఏలూరు నుంచి ఢిల్లీ బయలుదేరిన ఎంపీకి కొల్లేరుపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ (సిఈసి) ఛైర్మన్ సీపీ గోయల్ విజయవాడ ఎయిర్ పోర్టులో కలిశారు. కాసేపు గోయల్ తో ఎయిర్ పోర్టు లాబీలో భేటీ అయిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు సమస్యపై చర్చించారు. కొల్లేరు పై సుప్రీం కోర్టుకు ఇవ్వాల్సిన నివేదిక ఎప్పటికీ పూర్తి చేస్తారో చెప్పాలని గోయల్ ను కోరిన ఎంపీ, చర్చల సారాంశాన్ని ఢిల్లీ నుంచి మీడియాకు ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. లక్షలాది ఆక్వా రైతుల, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన కొల్లేరు సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరినట్లు ఎంపీ తన ప్రకటనలో తెలిపారు. కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ క్షేత్ర సరిహద్దుల నిర్ణయంలో సుదీర్ఘ జాప్యం జరుగుతుండటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా, అదే సమయంలో స్థానిక ప్రజల న్యాయసమ్మత హక్కులు, జీవనోపాధి కాపాడేలా కాంటూరు కుదింపు అంశం పరిశీలించి త్వరగా సుప్రీం కోర్టుకు నివేదిక సమర్పించాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా సిఈసి ఛైర్మన్ గోయల్ సానుకూలంగా స్పందించారని, ఏపీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబుతో, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తో కూడా చర్చించినట్లు గోయల్ తెలిపారన్నారు. వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తామని గోయల్ హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## కిరణ్ మోరే శిక్షణ శిబిరంకుఎంపికైన మచ్చా దత్త రెడ్డి

**- విజయనగరంలో ప్రత్యేక శిక్షణ**



అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి భారత మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ భారత జట్టుకు అనేక మ్యాచ్లకు వికెట్ కీపర్ గా చేసిన కిరణ్ మోరే ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి వికెట్ కీపర్ ల ప్రత్యేక శిక్షణా శిబిరానికి ఎంపికయ్యారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ సెలెక్టర్ ప్రముఖ వికెట్ కీపర్ కిరణ్ మోరే ఆధ్వర్యంలో విజయనగరం లోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నార్త్ జోన్ క్రికెట్ అకాడమీలో ఈ నెల 17వ తారీకు వరకు జరిగే రాష్ట్రస్థాయి వికెట్ కీపర్ల శిక్షణా శిబిరానికి మచ్చ దత్తారెడ్డి ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 మంది సీనియర్ యువ వికెట్ కీపర్ లను ఈ శిక్షణా శిబిరానికి ఆంధ్ర క్రికెట్ సంఘం ఎంపిక చేసింది.జిల్లాకు చెందిన వికెట్ కీపర్ మచ్చా దత్త రెడ్డి ఆంధ్ర రాష్ట్ర జట్టుకి అన్ని గ్రూపులలో ప్రాతినిధ్యం వహించారు. అండర్ 12, అండర్ 14, అండర్ 16, అండర్ 19, అండర్ 23, ఆంధ్ర రంజి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వికెట్ కీపర్ కు ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించడంతో ఆ శిక్షణా శిబిరానికి మచ్చ దత్తారెడ్డిని ఎంపిక చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా పర్యటన





శ్రీ సత్యసాయి జిల్లా, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటన ప్రశాంతంగా ముగిసింది. ఈ పర్యటన సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పర్యవేక్షణలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ పరిసరాలు, కాన్వాయ్ మార్గాలు, సభా ప్రాంగణం, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు.భద్రతా విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది.అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడటం జరిగింది.

## జీవనశైలి వ్యాధుల నిర్ధారణ,చికిత్సనే మన లక్ష్యం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 15 నేటి శుభోదయ :శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని అసంక్రమిత వ్యాధుల నియంత్రణ విభాగం ద్వారా జీవన శైలి వ్యాధుల,నిర్ధారణ చికిత్స,ఆన్లైన్ ఎంట్రీ అంశాలపై సిహెచ్ సిలలో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లకు శిక్షణను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ ఛాంబర్ లో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ....హైపర్ టెన్షన్,డయాబెటిస్,క్యాన్సర్,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ఇలాంటి వాటికి ఏ విధంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఏ విధంగా చికిత్స అందించాలి ఏ విధంగా ఆన్లైన్ ఎన్సిడి యాప్ లో నమోదు చేయాలి,ఎన్సీడీకి సంబంధించి రోజువారి స్ప్రెడ్షీట్ డాటాలను ఎంట్రీ చేయాలి వివరంగా తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా బిఎంఐను ప్రతి వ్యక్తికి లెక్కించి వారి యొక్క ఆరోగ్య స్థితిని తెలియజేయాలన్నారు.ఈ సందర్భంగా బిఎంఐ క్యాలిక్యులేషన్ ను చేసే విధానం గురించి తెలియజేయడం జరిగింది.పిఓఎన్సిడి డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ..హైపర్ టెన్షన్ లో ఎవరికైనా బీపీని చెకప్ చేసినట్లయితే 140/90 వస్తే ప్రీ హైపర్ టెన్షన్ లో ఉన్నందున,జీవనశైలి మార్పులపై కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.అదేవిధంగా మధుమేహం కోసం రాండం బ్లడ్ షుగర్ నిర్ధారణ పరీక్షల్లో 140 నుండి 200 వరకు వచ్చినట్లయితే ప్రీ డయాబెటిక్ లో ఉన్నందున ఇక్కడ కూడా జీవనశైలి మార్పులపై అవగాహన కలిగించాలన్నారు.అదేవిధంగా క్యాన్సర్ లో ఓరల్ క్యాన్సర్ నిర్ధారణ కోసం ముందస్తుగా త్రీ ఫింగర్ టెస్టును,బెస్ట్ క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ కోసం సెల్ఫ్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్ ని చేసుకోవాలని,గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ కోసం వీఐఏ పరీక్షను చేసుకోవాలన్నారు.జీవనశైలి మార్పుల్లో భాగంగా ఉప్పు,నూనెను తగ్గించాలని,శారీరక శ్రమ లేదా ఎక్సర్సైజ్ చేయాలని,ప్రతిరోజు 30 నిమిషాలు నడక లేదా వారానికి 150 నిమిషాలు నడక కొనసాగించాలన్నారు.పాన్ పరాగ్,గుట్కా,టొబాకో,ఆల్కహాల్ తీసుకోరాదని తెలియజేశారు.ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పాజిటివ్ కేసులు అన్నింటిని ఎన్సిడి యాప్ లో ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ఎన్ సి డి యాప్ ద్వారా నిర్ధారణ పరీక్షలను,నిర్ధారించిన కేసుల వివరాలను,అందించిన చికిత్సను,మందుల స్టాకును,మందుల కోసం ఇండెంట్ను నమోదు చేయాలన్నారు.జీవనశైలి వ్యాధులను అన్నింటిని నియంత్రించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలోడిపిసి పి.వెంకటేష్,డిహెచ్ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు,వివిధ సిహెచ్ సి ల నుండి వచ్చిన నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె వి కె వైరా శాస్త్రవేత్త డాక్టర్ వి చైతన్య మాట్లాడుతూ.... రైతులంతా యూరియా వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. యూరియా వాడకం వల్ల భూమి వాతావరణ కాలుష్యం పెరగడమే కాక పంటలలో తెగుళ్ల వ్యాప్తి చెందుతుందని రైతులకు తెలియజేశారు. సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే వాడాలని అధిక ఎరువులు వాడటం వలన భూమి నాశనం అవుతుందని రైతులకు తెలిపారు. రైతులు పంట మార్పిడి చేయాలని ఒకే రకమైన పంటను వేయడం వలన పురుగులు తెగుళ్ల వ్యాప్తి చెందట మే కాకుండా భూమి సారాన్ని కోల్పోతుందని కాబట్టి పంటలలో వైవిధ్యమైన పంటలు పప్పు దినుసులు చేర్చుకొని పంట మార్పిడి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని అవలంబించాలని విచ్చలవిడిగా రసాయనాలను వాడ వద్దని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉండే ఆవు పేడ మూత్రాన్ని వాడుకొని ఘనా మృతం జీవామృతం తదితర సేంద్రియ పదార్థాలు వాడి ప్రకృతిని కాపాడాలని రైతులకు సూచించారు. ఎరువులు కేవలం రసాయన ఎరువు లే కాకుండా సేంద్రియ ఎరువులతో పాటు సమతుల్య మైనటువంటి ఎరువులను వాడి నట్లయితే భూమి ఆరోగ్యాన్ని కాపాడచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే సాగునీటిని వృథా చేయొద్దని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్కం గంగులు , సర్పంచ్ మల్కం లక్ష్మి , ఉప సర్పంచ్ వాసం భీమరాజు, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు , ఏఈఓ అశోక్, భాగ్య లహరి రైతులు , తదితరులు పాల్గొన్నారు.

